వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 29, ఆగష్టు 2024 | 16 పేజీలు



## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

# ఓరుగల్లు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి



రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ

2లో..

**వరంగల్/హన్మకొండ - ప్రభాతవార్త:** చారిత్రాత్మకమైన ఓరుగల్లు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. బుదవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ గీతాలాపన అనంతరం హనుమకొండ జిల్లాల అధికారులతో సమావేశమై ప్రారంభమైంది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య జిల్లాలో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు, పార్కులు, స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, విపత్తుల నిర్మాణ సమయంలో ఇతరాత్ర అంశాల కోసం వినియోగిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాడ్ కంట్రోల్ సెంటర్, అండర్ గ్రౌండ్, డ్రైనేజీ ప్రతిపాదిక కూరగాయల మార్కెట్ విపత్తుల నిర్వాహణ, పారిశుద్ధ్య నిర్వాహణ, బయో మైనింగ్ ప్లాంట్, కాళోజి కళాక్షేత్రం తదితర అంశాలతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, తదితర శాఖల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ వివరించారు.

# మేమింతే.. మా తీరింతే..

పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం...

స్థానికంగా అందుబాటులో ఉండని కార్యదర్శులు.

ప విగ్రహాలను తలపిస్తున్న గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు.

కార్యదర్శులపై కొరవడిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ..

పనిచేసే గ్రామంలో నివాసం ఉంటున్న కార్యదర్శులు జిల్లాలో పదిలోపే..

దారి తప్పిన పంచాయితీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి...

మడివవి సాయిబాబు, ఆదివాసి సేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి



2లో..

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** పల్లెల్లో మెరుగైన ప్రగతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది ప్రభుత్వం అందించే వివిధ రకాల పథకాలతో పాటు, గ్రామాల్లో పారిశుద్ధ్య మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, జనన మరణ ధ్రువీకరణల నమోదు వంటి పనుల నిర్వహణలో గ్రామ పంచాయతీ కార్యదర్శులదే ప్రముఖ పాత్ర, గ్రామపంచాయతీ అభివృద్ధిలో ఇంత కీలకపాత్ర పోషించే కార్యదర్శులు స్థానికంగా ఉండడం లేదని ఆ గ్రామ పంచాయతీ ప్రజల నుంచి ఆరోపణలు వినపడుతున్నాయి.

2 పేజీలో

## నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



8లో..


### గణేష్ మండపాల నిర్వహకులకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్, ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతారణంలో నిర్వహించు కోవాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పి మాట్లాడుతూ పోలీస్‌శాఖ ద్వారా గణేష్ మండవ కమిటీ వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. మండప నిర్వహకులు పోలీస్‌పోర్టల్. టీఎస్‌పోలీస్.గొ.ఇన్‌లో పూర్తి వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దానిని పరిశీలించి ఆన్‌లైన్‌లోనే అనుమతులు జారిచేస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ వారు ...

## పేరుకు మాత్రమే ఎం.బీ.బీ.ఎస్ వైద్యురాలు




8లో..

### వైద్యం చేసేదంతా బి.ఎ.ఎం.ఎస్ వైద్యుడు

### ప్రజలను మోసం చేస్తున్న ఒ ప్రైవేట్ వైద్యుడు

### బయ్యారం కేంద్రంలో వైద్యుడి నిర్వాకం

మహబూబాబాద్, ప్రభాతవార్త

ఇటీవల కాలంలో ప్రైవేట్ ఆసుప్రతుల యజమానులు అర్హతకు మంచి వైద్యం చేస్తూ సామాన్య ప్రజల నుండి అందినకాడికి దోచుకుంటూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

## రౌడీషీట్స్‌ను పునః పరిశీలించాలి



16లో..

### జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ ఐపిఎస్

ములుగు క్రైమ్, ప్రభాతవార్త :

ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు.

## ఓరుగల్లు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి

మొదటి పేజీ తరువాయి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద జిల్లాకు సంబంధించి విద్య, వైద్య ఆరోగ్య, ఎంజీఎం ఆసుపత్రి ఐసిడీఎస్, వ్యవసాయ, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, ఇతర శాఖల గురించిన వివరాలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లా లో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు. వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధి, శాంతిభద్రతలు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ చారిత్రక నగరమైన వరంగల్‌లో అనేక చరిత్రిక దేవాలయాలు ఉన్న ప్రాంతం ఇదని పేర్కొన్నారు. చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగంలోనూ జిల్లా ముందుండాలన్నారు. సీఎం కుసుమ్ యోజన పథకం ద్వారా సౌర విద్యుత్‌ను వినియోగించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాధిస్తుండడం పట్ల నకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ ప్రబుత్వ పథకాల తీరు తనకు ఆకట్టుకుందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి చెందాడానికి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉండడం చాలా సంతోషకరమన్నారు. వరంగల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు అభిశృదనఇధలో ముందంజలో ఉండడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. నగరంలోని ఆసుపత్రులు ఎంతో పరిశుభ్రంగా ఉన్నాయనే విషయం తెలిసి చాలా సంతోషం కలిగిస్తుందన్నారు చారిత్రక వరంగల్ నగరంలో పర్యటించడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. సౌర విద్యుత్ విషయం ప్రస్తావన సమయంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందిస్తూ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఉచిత విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలుపగా గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. సమావేశం అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. జాతీయ గీతాలాపన అనంతరం సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయసీతక్క, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమీషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరి బుర్ర వెంకటేశం, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, తీర్మాన్ మల్లన్న, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు, నాయిని రాజేందర్‌రెడ్డి, కేసిఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్వినీతానాజీవాకడే, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల వివిధ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మేమింతే.. మా తీరింతే..

మొదటి పేజీ తరువాయి

డిఎస్ఆర్ తప్పుడు నివేదికల ద్వారా జిల్లా ఉన్నత అధికారులను మాయ చేస్తున్న విషయం గతంలో వార్తా దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికార యంత్రాంగం అప్పుడు అందర్నీ అప్రమత్తం చేసిన నేడు మళ్ళీ పంచాయతీ కార్యదర్శులు పాతబాటే పట్టారనే ఆరోపణ వినపడుతున్నాయి.

### ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్న గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు..?


రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. ఫిబ్రవరి1తో వారి ఐదేళ్లపాలనకు తెరపడింది. దీంతో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అప్పుడు పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా జీవో జారీ చేశారు. అప్పటి నుండి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 12,769 పంచాయితీలకు కలెక్టర్లు ప్రత్యేక అధికారులను నియమించారు. ఎమ్మార్వో, ఎంపీడీవో, వ్యవసాయాధికారి, ఎం.ఈ.వో, మండల పంచాయతీ అధికారి స్థాయి గెజిటెట్ సిబ్బందని ప్రత్యేక అధికారులుగా నియమించారు. సర్పంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రత్యేక అధికారులు బాధ్యతలు నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### కార్యదర్శులపై కొరవడిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ..

గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమితులైన అధికారులు గ్రామ పంచాయతీలో జరిగే కార్యక్రమాలపై, కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ కొరవడింది. ఏదైనా ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారు మొక్కబడిగా వచ్చి పోతున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. గ్రామ పంచాయితీలో ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్న ప్రత్యేక అధికారులు తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడచిన ఆరు నెలల కాలంగా జిల్లాలో కొన్ని గ్రామ పంచాయతీలలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మారుమూల ప్రాంతాల పల్లెల్లో ఐతే పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. మండల కేంద్రానికి దూరంగా ఉన్న గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారనే విషయంపై మండల పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

### ములుగు జిల్లాలో 174 గ్రామపంచాయితీలలో స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండే కార్యదర్శుల సంఖ్య పదిమందిలోపే..?

ములుగు మండల కేంద్రంలోని ఓ మేజర్ గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ హనుమకొండ కేంద్రంగా ఉంటూ రాకపోకలు సాగిస్తూ... నేనే రాజు... నేనే మంత్రి.. అనే సామేత ఈ పంచాయతీ కార్యదర్శి వ్యవహారి శైలికి అద్దం పడుతుంది. ఇదే బాటలో జిల్లాలో చాలా మంది కార్యదర్శులు తాము పనిచేసే గ్రామపంచాయతీకి సుమారు 20 నుండి 50 కిలోమీటర్ల దూరంలో నివవాసం ఉంటూ పల్లెల్లో ప్రగతికి



ఆటంకంగా మారుతున్నారు. తాడ్వాయి మండల పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు పసర, ఏటూరునాగారం కేంద్రంగా ఉంటూ విధులకు హాజరవుతున్నారని సమాచారం. అలాగే వెంకటాపురం మండలాలలో కొన్ని గ్రామాల కార్యదర్శులు ఏటూరునాగారం నుండి రాకపోకలు సాగిస్తున్నారు. ఉన్నతాధికారులు కల్లుగప్పి డిఎస్ఆర్‌లో నేటికీ తప్పుడు నివేదిలను అప్లోడ్ చేస్తున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల, పారిశుద్ధ్య నిర్వహణకి పెద్ద పీఠ వేయాల్సిన గ్రామపంచాయితీ కార్యదర్శులు నేటికీ నిర్లక్ష్యంగా ఉన్నారు. మేమింతే.. మా తీరింతే.. అంటూ మితిమీరిన పోకడలతో పలు పంచాయతీలను భ్రష్టు పట్టిస్తున్న కొందరు కార్యదర్శుల తీరుతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో ఫాగింగ్ మాట జాడే లేదు. మురికి గుంటలలో ఆయిల్ బాల్స్ వేసే విషయం దేవుడెరుగు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శులను ప్రక్షాళన చేయకపోతే పంచాయితీల్లో మెరుగైన పాలన సాధ్యం కాదంటున్న ప్రజల వినతిని జిల్లా అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాలి. ములుగు జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో ప్రగతి పథంలో ముందు వరసలో నిలబెట్టాలంటే ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకచర్యలు చేపడితే తప్పకుండా మెరుగైన ఫలితాలు ఉంటాయని ప్రజలు అంటున్నారు. దారి తప్పిన పంచాయితీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి..

### మడివి సాయిబాబ, ఆదివాసి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



జిల్లా పంచాయితీ అధికారి ప్రతి గ్రామపంచాయితీపై ప్రత్యేక దృష్టి సారించి ఆ గ్రామ పంచాయితీలో కార్యదర్శి స్థానికంగా ఉంటున్నాడా.. లేదా.. అని గ్రామ స్థాయిలో విచారణ జరిపిస్తే ఫేక్ డిఎస్ఆర్ యాప్‌తో అధికారులను బురిడీ కొట్టించి, గ్రామపంచాయతీ అభివృద్ధిక అడ్డంకిగా మూరుతున్నఅనేక సంఘటనలు బయటకు వస్తాయి. ములుగు జిల్లా, మండలంలో ఉన్న మల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కూడా స్థానికంగా ఉండటం లేదని సమాచారం ఇక్కడ పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో ప్రజలకు కార్యదర్శులు అందుబాటులో ఉండడం లేదు. క్షేత్రసస్థాయిలో అధికారులు ప్రజల మధ్యకి వెళితే ఈ వ్యవహారం పై లోతుగా విచారణ జరిపితే దారి తప్పిన పంచాయతీ వ్యవస్థ గాడిలో పడుతుంది. నాలుగు గోడల మధ్య సమావేశాలతో ఈ సమస్య పరిష్కారం కాదు.

## కాలుష్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

నగరంలోని గొల్లగూడెం రోడ్ నందు గల కాకతీయ పాఠశాల ఆవరణలో పర్యావరణంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన తుంబూరి దయాకర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం పట్ల మనం అందరం బాధ్యతగా వ్యవహరించి పచ్చదనాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. విరివిగా అందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయాలని కోరారు. పాఠశాల విద్యార్థులు పర్యావరణంపై ర్యాలీ చేసి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ షేక్ ఫరీద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మొక్కలు నాటి కాలుష్య రహిత నవ సమాజాన్ని నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 'కక్కిరాలపల్లి'లో పోచమ్మ బోనాలు



**ఐనవోలు, ప్రభాతవార్త**

మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో గ్రామ దేవత పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనం తయారు చేసుకుని డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు అమ్మవారి గుడి వద్దకు తరలి వెళ్లారు. యువకుల కేరింతల మధ్య బోనాలు ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. వర్షాలు బాగా కురిపించి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి

### భోజన నాణ్యతను తనిఖీ నివేదికను సమర్పించాలి

### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

జిల్లాలో చేపడుతున్న బుధవారం ప్రభుత్వ పాఠశాల బోజనం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని విద్యార్థులతో మధ్యాహ్న బోజనం చేయాలని, పాఠశాలలో వసతులు, బోజన నాణ్యతను తనిఖీ చేసి నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన చేసి, మధ్యాహ్నబోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ బోజనం చేశారు. విద్యార్థులతో వసతులు, మెనూ ప్రకారం బోజనం పెడుతుంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, యూనిఫామ్, పాఠ్య నోట్ పుస్తకాలు అందిస్తున్నట్లు ఆంగ్ల మాద్యమంలో బోధన చేస్తున్నట్లు ఆయన అన్నారు. నిష్టాతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ.. విచ్చలవిడిగా మద్యంషాపుల నిర్వహణ

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

**కార్పొరేషన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ విచ్చలవిడిగా మద్యం షాపులు నడుపుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. బుధవారం సుందరయ్య భవనంలో జరిగిన ఖమ్మం నియోజకవర్గ సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నగరంలో రోడ్ల వైపు ఉన్న వైన్‌షాపుల వద్ద విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని మద్యం కొనుగోలు చేసిన వారు వైన్‌షాపుల రోడ్లమీద రోడ్డు పక్కన నిలుచుని తాగుతున్నారని దీనివల్ల వచ్చిపోయే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అన్నారు. పర్మిట్ రూముల పేరుతో వైన్‌షాపును ఆనుకొని బార్లను నిర్వహిస్తున్నారన్నారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాప్ నడుపుతున్న వాళ్లపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, వారి షాపు అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఎటువంటి చర్యలు చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, సిపియం రఘునాధపురం మండల కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఖానాపురంహావేలి కార్యదర్శి దొంగల తిరుపతిరావు, టూటౌన్ కార్యదర్శిబోడపట్ల సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు పి.రమ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు,ఆగస్టు 28,ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు.ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల డెంగ్యూ,మలేరియా,చికన్‌గున్యాలు వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా రోజుకు ఎన్ని కేసులు నమోదు అవుతున్నాయని డాక్టర్ ప్రియాంకను అడిగి తెలుకొని రికార్డులను పరిశీలించారు.వార్డులో తిరుగుతూ రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.జ్వరాలకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని డాక్టర్‌కు సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్ మందులతో పాటు 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు.పట్టణ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.అనంతరం ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి తొర్రూరుకు సంబంధించిన డపింగ్ యార్డ్‌కు పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వినోద్,హెల్త్‌అసిస్టెంట్ రాజు,శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరి మాజీ సర్పంచ్ మృతి

చెన్నారావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త



అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతిచెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో బుధవారం నెలకొంది. గ్రామానికి చెందిన చీకటి పెద్దయ్య 2001లో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచిగా ఎన్నికైన గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేశారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడని స్థానికులు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

### -కాంగ్రెస్ నాయకుల పరామర్శ....

కాగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ సర్పంచ్‌లు మాదారపు భాస్కర్, భద్రునాయక్, చంద్రయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చిందం కుమార్ రవినాయక్, మాదారపు చరణ్, గణేష్, రాజు, చిన్న సోమయ్య, తాడెం ప్రభాకర్, మల్లం వేణు, చేరాలు, కుక్కల అవోక్, ప్రణయ్, రఘు, ప్రవీణ్, రామకృష్ణ, ప్రశాంత్,యాకాంతం, రాజు, కార్తీక్, అరుణ్, రాకేష్, అఖిల్, శేఖర్, అజయ్,ప్రేమ, కరుణాకర్, అనిల్, విజయ్ దితరులు పాల్గొన్నారు.

## బెల్లం స్వాధీనం ఇద్దరిపై కేసు నమోదు

చెన్నారావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

నాటుసార నల్లబెల్లం అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. అందిన సమాచారం మేరకు చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించామన్నారు. నాటుసారా నల్ల బెల్లం అక్రమంగా తరలిస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యులైన సొల్ల తండాకు చెందిన భూక్య బధ్రు, అడ్డబాట తండాకు చెందిన బోదరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారి నుండి 120 కేజీల నల్లబెల్లం, 20 కేజీల పట్టిక ఏడు లీటర్ల నాటుసారాలు రెండు ద్విచక్ర వామనాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదుచేశారు. ఈ దాడులలో ఎస్ఐ రాజన్న, శార్వాణి, కానిస్టేబుల్స్ సురేందర్, రామ్మూర్తి, నాగరాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## గణపురంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

గణపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. బుధవారం యువకులు, చిన్నారులు ప్రత్యేక వేషధారణలో ముస్తాబయ్యారు. అనంతరం మండల కేంద్రంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసినటువంటి ఉట్టిలను కొట్టి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్,బాను, ప్రణయ్, వోల్లాల అభి, నాగేష్ సాయి చరణ్ అభి తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై యువకుడు మృతి

నెక్కొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త



ఓ యువకుడు తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన మండల కేంద్రం నెక్కొండలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చింత తిరుపతి కుమారుడు చింత జయంత్ కుమార్(22) అనే వ్యక్తి ఇంటర్ పూర్తిచేసుకొని హైదరాబాద్‌లో అప్రెంటీస్ చేస్తున్నాడని అతను ప్రేమించిన అమ్మాయితో వివాహం చేయమని పదే పదే తల్లిదండ్రులను అడగగా తల్లిదండ్రులు ఉద్యోగం వచ్చిన తర్వాత చేసుకోవాలని మందలించడంతో మనస్థాపం చెంది మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో గడ్డిమందు తాగగా ఎంజిఎంలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 9 గంటలకు మృతిచెందినట్లు నెక్కొండ ఎస్ఐ మహేందర్ తెలిపారు. దీంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యాంతమయ్యారు.

## ఇసుక రవాణాను నిరోధించడానికి కందకాల ఏర్పాటు

నెల్లికుదురు, ఆగస్టు 28, ప్రభాతవార్త

అక్రమ ఇసుక రవాణాను నిరోధించడానికి కందకాల ఏర్పాటు చేసినట్లు స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి ఆకేరువాగు పరివాహక ప్రాంతం నుండి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు ఏలాంటి ఇసుక రవాణా జరుగకుండా ఉండేందుకుగాను ఇసుక రవాణా జరిగే ప్రాంతాల్లో ట్రాక్టర్లు దిగకుండ ఉండెందుకు జేసిబి సహాయంతో పలుచోట్ల కందకాలను ఏర్పాటు చేశామని,ఇసుక రవాణా ప్రదేశాల్లో నిఘాను ఉంచి,రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ల యాజమాన్యాలను హెచ్చరించారు.

## నేరాలు-దారుణాలు

## మరణించిన బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

గార్ల, ఆగష్టు28 ప్రభాతవార్త:



చిన్నతనం నుండి ఒకేపాఠశాలలో చదువుకున్న బాల్యమిత్రులు తమ బాల్యమిత్రుడు అనారోగ్యంతో మరణించడంతో తోటి బాల్యమిత్రులు కలిసి వారి కుటుంబానికి ఆర్థికంగా చేయూత నందించారు. గార్ల జీవంచిపల్లికి చెందిన న్యాయవాది జంజాల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించాడు. తోటి మిత్రుడు న్యాయవాది వృత్తిలో ఉన్నా ఆర్థికంగా లేకపోవడంతో మిత్రులు తలోచేయివేసి అండా నిలిచారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే సదుద్దేశ్యంతో జీవంచిపల్లిలోని యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి ఈసందర్భంగా మిత్రుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. తమవంతు ఆర్థిక సహాయంగా 35వేల రూపాయల నగదును అందించి తమప్రగాఢసానుభూతి సంతాపాన్ని తెలిపి దైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. ఆర్థికంగా చేయూత నందించిన బాల్యమిత్రులకు మిత్రుడి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మిత్రులు సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, షేక్ బుడాన్, మాచర్ల సుందర్‌కుమార్, సూత్రపు శ్రీనివాస్, మల్లోజు శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, గూడెపురాము, గుగులోత్ భద్రునాయక్, లక్ష్మారెడ్డి, అక్కి ఉప్పలయ్య, అలవాల వీరన్న, తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి సహాయం

చిట్యాల, ఆగస్టు 28, ప్రభాతవార్త



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన మృతుడు కాదాసి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ పోలవేణి పోషాలు, మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్యలు పరామర్శించి ఓదార్చారు. అనంతరం 25 కిలోల బియ్యంతో పాటు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి వెంట గ్రామస్తులు, సిద్ధు,రవి, రమేష్,పవన్, వెంకటేష్, కుమార్, సమ్మయ్య, సారయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

చిట్యాల, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక హైస్కూల్లో 2010-11 బ్యాచ్‌కి చెందిన సముద్రాల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు సహచరులు ముందుకు వచ్చారు. రమేష్, దశదినకర్మ సందర్భంగా రూ. 11వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సహచరులు నయీమ్ పాషా, దుగ్యాల సందీప్,మైదం శ్రీకాంత్, జన్నె సదానందం, మొలుగూరి భాను ప్రసాద్(రాఖీ) తదతరులు పాల్గొన్నారు.



# జ్వరాల నియంత్రణకు ఇంటింటా సర్వేలు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

**-కాటారం పిహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**-ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా**

**-రక్తపరీక్షల్లో లక్షణాలుంటే ఎలీషా పరీక్షలు నిర్వహించాలి**



*కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త*

ఏమ్మా..మీది ఏ ఊరు..ఎక్కడి నుంచి వచ్చారు..ఏ వ్యాధితో బాధపడుతున్నారు..వైద్య పరీక్షలు చేయించుకున్నారా అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ వైద్య సేవలకు వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఆకస్మీక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి పరిసరాలు మొత్తం కలియ తిరిగి ఓపి రిజిష్టర్‌తో పాటు ఆసుపత్రిలో సేవలు పొందుతున్న ప్రజలను వైద్య సేవలపై ఆరా తీశారు. రక్తపరీక్ష నిర్వహించే లాబ్‌ను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తయారు చేయాలన్నారు. జలుబు, దగ్గుతో బాధపడేవారు ఎక్కువగా వస్తున్నారని, బుధవారం 150మంది వరకు వైద్య సేవలకు వచ్చినట్లు వైద్యాధికారులు తెలిపారు. జ్వరాల నియంత్రణకు ఇంటింటి సర్వే చేయాలని, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలన్నారు. రక్తపరీక్షల్లో లక్షణాలు ఉంటే ఎలీషా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని సూచించారు. మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హర్‌రావు మండలాల్లో వైద్యుల నివాస గృహాల నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. కాళేశ్వరంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూములు కేటాయించాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో వారివెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణ రావు, ఆర్డీఓ మంగీలాల్, తహశీల్దార్ ఏ.నాగరాజు, స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, పిహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులకు తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

**-వసతి గృహాలను ఆకస్మీకంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**-గిరిజన డిడి సమావేశానికి రావడం లేదని ఆగ్రహం**

**-యూత్ ట్రైనింగ్ కేంద్రం నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం**



*కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ బుధవారం కాటారం మడంలంలో విస్తృతంగా పర్యటించారు. యూత్ ట్రైనింగ్ కేంద్రం, కేజీబీవి పాఠశాల, గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఏదేని అసత్యవసర సేవలకు జిల్లాకేంద్రంలోని 100పడకల ఆసుపత్రికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఆరోగ్యం బాగాలేక ఇండ్లకు వెళ్లిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయాలని సూచించారు. సంక్షేమ వసతి గృహల్లో సోలార్ హీటర్లు, ఆర్ఓ ప్లాంట్స్ ఏర్పాటుకు మండల ప్రత్యేకాధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వినియోగానికి పనికిరాకుండా నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించాలని ఆదేశించారు. గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలల్లో డార్మెటరి అప్పగించకపోవడం వల్ల విద్యార్థులు ఆరుబయట భోజనం చేయాల్సి వస్తుందని, తక్షణమే డార్మెటరి అప్పగించు విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిడిని ఆదేశించారు. అదేవిధంగా యూత్ ట్రైనింగ్ నిర్వహణ కేంద్రం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. భవనం నిర్వహణ లోపం వల్ల నిరుపయోగంగా ఉందని, వినియోగంలోకి తేవాలని, వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించి ముస్తాబు చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ డిడి ఒక్క సమావేశానికి కూడా రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేజిబివి పాఠశ్యాలల్లో చేపట్టిన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వంట సామాన్లు భద్రపరుచు గదిని పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందించాలని తెలిపారు. నిత్యావసర సరుకులు సకాలంలో సరఫరా జరుగుతుంతా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డీఓ మంగిలాల్, తహశీల్దార్ ఏ.నాగరాజు, కళశాలల ప్రిన్సిపాల్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

**-ప్రభుత్వ భూముల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే కూల్చివేత చర్యలు చేపట్టాలి**

**- ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ చేయకుండా రక్షణ చర్యలు చేపట్టాలి**



*కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త*

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కాటారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, ఐటిఐ, టిజిఐఐసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహూల్ శర్మ మాట్లాడుతూ..కాటారం డివిజన్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు భూమి అవసరం ఉందని, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కాటారంలో ఐటిఐ, టిజి ఐఐసి కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించామని, పనులు ఎందుకు ప్రారంభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి లభించడమే కష్టమైన నేపథ్యంలో ఎన్నో ప్రయాసాలకు లోనై భూమి కేటాయించామని తక్షణమే పనులు చేపట్టాలని ఆదేశించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభం కాకపోతే నివేదికలు అందజేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ప్రభుత్వ సర్వే నెంబర్ భూములు రిజిస్ట్రేషన్ చేయకుండా పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని, రిజిస్ట్రేషన్ శాఖకు లేఖ వ్రాయాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ స్థలంలో ఇండ్ల నిర్మాణాలకు ఇంటి నంబర్స్ కేటాయించొద్దని డిపిఓకు సూచించారు. ప్రభుత్వ భూముల్లో ఇండ్ల నిర్మాణాలు చేపడితే కూల్చివేత చర్యలు చేపట్టాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణ రావు, ఆర్డీఓ మంగిలాల్, తహశీల్దార్ ఏ.నాగరాజు, ఐటిఐ ప్రిన్సిపాల్ భిక్షపతి, టిజిఐఐసి డిఈ స్మరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

# పొరపాట్లకు తావులేకుండా ఎల్ఆర్ఎస్‌ను పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

**-కొత్తపల్లిలో జరుగుతున్న ఎల్ఆర్ఎస్‌ను తనిఖీ చేసిన కలెక్టర్**

*కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త*



ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే నెంబర్ 16, కుంభం మధూకర్ స్థలంలో జరుగుతున్న ప్రక్రియలో ఆన్‌లైన్ చేయు విధానాన్ని పరిశీలించారు. గిర్దావర్, ఇరిగేషన్, ఎంపిఓలు నమోదు చేసిన తదుపరి ఆన్‌లైన్‌లో అదనపు కలెక్టర్ పరిశీలనకు వస్తాయని, అదనపు కలెక్టర్ పరివీలన ఆమోదం తదుపరి కలెక్టర్ ఆమోదించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. స్థలానికి నాలుగు పక్కల హద్దులు ఆన్‌లైన్ నమోదు చేసిన తదుపరి ఎంత మొత్తం చెల్లించాలో ధర నిర్ణయించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర ప్రకారం చెల్లింపు చేయాల్సి ఉంటుందని, తదుపరి చెల్లింపు ప్రక్రియ జరగగానే ఆన్‌లైన్ ద్వారానే క్రమబద్దీకరణ జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆర్అండ్‌బి విశ్రాంతి భవనంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటును పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్, డిపిఓ నారాయణ రావు, తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపిఓ పిల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతాం

**-మహదేవపూర్ పోలీస్ సిఐ రామచందర్ రావు**

*కాళేశ్వరం, ఆగష్టు 28, ప్రభాతవార్త*



అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి ఉక్కుపాదం మోపడం జరుగుతుందని మహదేవపూర్ సిఐ కె.రామచందర్ రావు అన్నారు. బుధవారం మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో పర్యటించి వారు మాట్లాడారు. మహదేవపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో గ్రామగ్రామాన పోలీస్ నిఘాను ఉధృతం చేయడం జరిగిందని, తద్వారా నేరస్థులు తప్పించుకునే ఆస్కారాలు లేవని అన్నారు. ఎవరైనా సరే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువత చెడు వ్యసనాలైన గంజాయి, డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలతో పాటు ఇతరత్రా వ్యసనాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గ్రామాల్లో అందరూ సంఘటితమై సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని కోరారు. తద్వారా ఆయా గ్రామాల్లో నేరాల నియంత్రణ ఉండి నేరాలు జరిగే ఆస్కారం ఉండదన్నారు. కావున మహదేవపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో అందరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని సిఐ రామచందర్ రావు పిలుపునిచ్చారు. కాళేశ్వరం అంతర్‌రాష్ట్ర వంతెన ద్వారా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాల నుండి ప్రజలు వస్తుంటారని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. కావున పోలీసులకు సహాయ సాకారాలు అందించి ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలని అన్నారు.

# విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సిపిఐ హనుమకొండ జిల్లా**

**కార్యదర్శి కర్రె బిక్షపతి**



*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*
విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. బుదవారం ఆగస్టు 28 విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ హైదరాబాద్ బషీర్‌బాగర్ విద్యుత్ ఉద్యమంలో జరిగిన కాల్పులలో నలుగురు అమరులయ్యారని, ఫలితంగా నాటి ప్రభుత్వం ప్రజావ్యతిరేకతకు దిగి పోయిందని అన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణాయాలు చేసే ఏ ప్రభుత్వం అయినా తలవంచక తప్పదని విద్యుత్ ఉద్యమం రుజువు చేసిందన్నారు. నేడు కంపేంద్రంలోని మోడి ప్రభుత్వం కూడా దేశంలో నియంతృత్వ విధానాలతో పాలన సాగిస్తూ ప్రజాస్వామ్య రాజ్యాంగ, వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తు, వారికి లక్షల కోట్ల రూపాయల రాయితీలు కల్పిస్తూ పేదల, మధ్య తరగతి వర్గాల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తుందన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు, టి.వెంకట్రాములు, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు, మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, కొట్టెం వెంకటేష్, అనుకారి అశోక్, బత్తిని అనిల్, ఎర్ర కుమారస్వామి, లావణ్య, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ సమావేశంలో పాల్గొన్న ఆర్ట్స్ కళావాల ప్రిన్సిపాల్

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ప్రము ఖులతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా జాతీయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతితో గవర్నర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గెల్చుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎంతో కష్టపడితే గానీ జాతీయస్థాయిలో అవార్డు అందుకోలేరని, సామాజిక సేవలో నిరంతరం కొనసాగాలని విద్యార్థులను, యువతను జాతీయ సేవకు సన్నద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రులు ఉన్నత విద్య ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, హన్మకొండ, వరంగల్ కలెక్టర్‌తోపాటు అధికారులు పాల్గొన్నారు.

## కేయూ పార్ట్‌టైం లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28 ప్రభాతవార్త :*
కేయూలోని హ్యూమనటిస్ బిల్డింగ్‌లో పార్ట్‌టైం లెక్చరర్స్ అసోసియేషన్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసమావేశంలో కేయూ పార్ట్‌టైం లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సోల్తి కిరణ్‌గౌడ్, జనరల్ సెక్రటరీగా డా.కే.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా డా.సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డా.విజయ్‌కుమార్, ట్రెజరర్‌గా కెవిఎస్.నరేందర్, అడ్వయిజర్‌గా డా.ఎంకె సుమంత్, డా.ఓ మోహన్, కోఆర్డినేటర్‌గా రాజేంద్ర ప్రసాద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ కేయూలోని పార్ట్‌టైం లెక్చరర్స్ అందరి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా ఫుల్‌వర్క్‌లో ఉన్న ప్రతీ పార్ట్‌టైం అధ్యాపకులకు ఎస్ఎఫ్‌సి రెగ్యులర్ అని తేడా లేకుండా కన్వర్షన్‌కోసం యూనివర్శిటీ అధికారులు, ప్రభుత్వ పెద్దల ప్రజాప్రతినిధుల సహాయ సహకారంతో మన సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేస్తానని తెలిపారు.

## రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*పరకాల ఆగస్టు 28, ప్రభాతవార్త*
మండలంలోని రాయపర్తి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన దేవా రైతు సేవా కేంద్రాన్ని బుదవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవ రైతు సేవా కేంద్రం ద్వారా మెరుగైన సేవలను అందిస్తూ, రైతుల నమ్మకాన్ని పెంచేలా నిర్వాహకులు వ్యాపారం కొనసాగించాలని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. రైతులు నియంత్రిత పంటలు సాగు చేసి ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువుల రక్షణ హైడ్రాతోనే సాధ్యం

**హైడ్రాను పరకాలలో కూడా ఏర్పాట్లు చేయండి**

**మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత**

*పరకాల, ఆగస్టు 28, ప్రభాతవార్త*



చెరువుల ఎన్‌టిఎల్, బఫర్‌జోన్ల రక్షణ హైడ్రాతోనే సాధ్యమని, పరకాల మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత ఒక ప్రకటణలో తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునేందుకు హైడ్రా పరిధిని రాష్ట్రం మొత్తం విస్తరించాలని కోరారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో వివిధ చెరువులను నాలాలు, కుంటలను ప్రభుత్వ ఎండోమెంట్ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై హైడ్రా తన ప్రతాపాన్ని చూపిస్తోందన్నారు. చెరువులు, కుంటలపై ప్రత్యేక దృష్టి పెట్టిన హైడ్రా అధికారులు అక్రమంగా నిర్మాణాలు చేపట్టి ఎంతటి వారైనా సరే... చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా చర్యలపై ప్రశంసల వర్షం కురుస్తుందని తెలిపారు. అలాగే పరకాలలో సైతం హైడ్రాను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పరకాల నియోజకవర్గంలో కూడా భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు చేపట్టారని... వాటిని కూలగొట్టడానికి పరకాలలో కూడా హైడ్రాను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే అక్రమ కట్టడాలపై ప్రభుత్వం హైడ్రా ఉక్కు పాదం మోపడంతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుందుకు ఏ ప్రభుత్వం ధైర్యం చేయలేదని, సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాఇన్న అందరు స్వాగతిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ లాగే పరకాల నియోజకవర్గంలో కూడా ఎన్నో చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యాయని, రియల్టర్లు ఫీడర్ ఛానెళ్లు ధ్వంసం చేసి భూములు ఆక్రమించారని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

*పరకాల, ఆగస్టు 28, ప్రభాతవార్త*
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని కళాశాల ఎదుట ఖాళీ ప్లేట్లతో నిరసన చేపట్టి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం అమలు చేయకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కాలర్షిప్ ఫిజు రియంబర్స్మెంట్ 1400 కోట్ల బకాయిలను విడుల చేయాలని ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిధులు సకాలంలో విడుదల చేయాలని వార్డెన్స్ ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూనియర్ కాలేజ్‌లో ఉన్న మూత్రశాలలు, మరుగుదొడ్లు, మరమ్మత్తులు చేయించాలని ఎస్సీ, బీసీ మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సాయితేజ, మహేష్, తరుణ్, వినయ్, అజయ్, వర్మ, విష్ణుతేజ, విద్యార్థులు పాల్గొన్నారు.




## నేడు కల్లెడలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*పర్వతగిరి, ఆగస్టు 28, ప్రభాతవార్త*
నేడు మండలంలోని కల్లెడ గ్రామంలోని డీసీసీబీ బ్యాంక్ పక్కన పీఏసీఎస్ హాల్‌లో మద్యాహ్నం 2.30 నిమిషాలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు లబ్ధిదారులకు పంపిణి చేయనున్నట్లు పర్వతగిరి తహసీల్దార్ ఒక ప్రకటణలో తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరై తమకు సంబందించిన చెక్కులను పొందాలని వారు తెలిపారు.

## ఓటర్ లీస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

**-ఎంపిడివో శంకర్‌నాయక్**

*పర్వతగిరి, ఆగస్టు 28, ప్రభాతవార్త*



ఓటర్ లీస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో ఎం.శంకర్‌నాయక్, ఎంపివో పి.శ్రీనివాస్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదరున్నలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివో ఎం.శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఓటర్ లీస్ట్ హౌస్ వారిగా, వార్డు వారిగా త్వరగా మ్యాపింగ్ పూర్తి చేయాలని, అన్ని గ్రామాల్లో ప్రతి రోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, డ్రైనేజీ కాలవలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో మిగిలిన ప్లాంటేషన్ అన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఎంపివో శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని సూచించారు. ఎంపిడివో ఎం.శంకర్‌నాయక్, ఎంపివో పీ.శ్రీనివాస్, ఏపీవో సుశీల్‌కుమార్ ఈసీ రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డీఎం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసి డిపో మేనేజర్ భూక్య ధరంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ డిపో పరిధిలో జమ్మికుంట, వేలురు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలావరంల్, హనుమకొండ, హాసన్‌పర్తి, కమలాపూర్, వరంగల్ హనుమకొండ, కాజిపేట మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధికి వారి సౌకర్యవంతమైన ప్రయాణం కొరకు తమ సూచనలను, సలహాలను అందించాలని కోరారు. ఇందుకొరకు గురువారం ఉదయం 11 గంటల నుండి 12గంటల వరకు 9959226049కు ఫోన్ చేసి పై రూట్లో ఏమైనా సమస్యలు ఉంటే పై నెంబర్లు ఫోన్ చేసి సమస్యల పరిష్కారానికి సంప్రదించాలని డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ ఒక ప్రకటణలో కోరారు.

## కేయూ డిగ్రీ రెండవ, నాలగ్వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28 ప్రభాతవార్త :*
మే నెలలో నిర్వహించిన కేయూ డిగ్రీ (బీఏ, బీకాం, బీఎస్సీ) రెండు, నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి బుధవారం విడుదల చేశారు. రెండవ సెమిస్టర్‌లో 28శాతం, నాల్గవ సెమిస్టర్‌లో 36శాతం ఉత్తీర్ణత అయినట్లు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డా.తిరుమల దేవి వెల్లడించారు. ఈకార్యక్రమంలో క్యాంపు ఆఫీసర్‌లు ఆసిం ఇక్బాల్, సమ్మయ్యతోపాటు సహాయ రిజిస్ట్రార్ ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకుంటా



– తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ములుగు జిల్లా, ఆగస్టు 28, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం జిల్లాలో పర్యటించి రాత్రి లక్నవరం సరస్సు ఐలాండ్‌లోని కాటేజ్‌లో బస చేసిన విషయం విధితమే బుధవారం ఉదయం లక్నవరం సరస్సులో రాష్ట్ర గవర్నర్, మంత్రి సీతక్క, నరపిన్సిపల్ సెక్రెటరీ బి. వెంకటేశం లతో కలిసి బోటింగ్ చేస్తూ లక్నవరం సరస్సు అందాలను తిలకించారు. అనంతరం మంత్రి సీతక్క రాష్ట్ర గవర్నర్ పర్యటన ప్రశాంతంగా ముగిసిందని, త్వరలోనే గవర్నర్ ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా నియామకం ఐనా తరువాత మొదటి పర్యటన ములుగు జిల్లాకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గవర్నర్ పర్యటనలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రతినిధులకు, జిల్లా యంత్రాంగానికి మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఏరియా ఆసుపత్రిలో పర్యటించిన గవర్నర్ :

ములుగు జిల్లాలో రెండు రోజుల పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి జిల్లా కేంనరదంలోని ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్‌కి ఆస్పత్రిలో పేషంట్‌లకు అందిస్తున్న వైద్య సేవల గురించి అధికారులు వివరించారు. స్వయంగా రాష్ట్ర గవర్నర్, మంత్రి సీతక్క రోగులను అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేషంట్‌లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఎండి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఎస్పీ శబరీష్, ఐటి డిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్ జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

## తప్పులను త్వరితగతిన సరిచేయాలి

-ఆర్డివో నర్సింహరావు



**మరిపెడ,ఆగస్టు28,ప్రభాతవార్త** త్వరలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్‌లిస్ట్‌లో ఉన్న ఓటర్ల పేర్లు, ఇంటిపేర్లు, అడ్రస్ తదితర తప్పులను సరిచేయాలని ఆర్డివో నర్సింహరావు బిఎల్‌వోలకు సూచించారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఓటరుకార్డులో ఎటువంటి తప్పులున్నా వెంటనే సరిచేయాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేయడం మన బాధ్యత అన్నారు. డబుల్ ఓట్లు ఉన్నా, చనిపోయినా, పెళ్లి అయిన అమ్మాయిల పేర్లను ఓటరు జాబితా నుండి తొలగించాలన్నారు. జరుగబోయే ఎన్నికల వరకు నూతన ఓటరులిస్ట్‌ను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారు సైదులు, డిప్యూటి తహశీల్దారు రేణ, సుచిత్ర, నారాయణరెడ్డి, ఆర్.ఐ ప్రశాంత్, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## లక్ష్మిపురం గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

**దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త** మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన బుదవారం అంగరంగ వైభవంగా చేశారు. గ్రామంలో పిల్లాపాపలు చల్లంగా ఉండాలని మహిళలు మంగళహారతులతో డప్పు చప్పుళ్లతో బయలుదేరి రేణుక ఎల్లమ్మతల్లి దగ్గరికి వెళ్లి మొక్కులను చెల్లించుకుంటారు. సురపానియం గటం కుండలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కక్కెర్ల శరత్‌గౌడ్ దంపతులు తీసుకొని వెళ్లారు. జాంబావంతులు డప్పు చప్పుళ్లతో బయలుదేరి వెళ్లి రేణుక ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాము నూరి సుమన్, కన్నం చిరంజీవి, మామునూరి రమేష్, తొగరు విద్యాసాగర్ గౌడ్, బొమ్మగాని రాజబాబు, గడ్డమీది రాంబాబు, బొమ్మగాని నరేందర్, లక్ష్మణ్‌కుమార్, నాగపూరి మల్లయ్య, తొగరు స్వామి, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులను మరిచిపోరు

*దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త*



విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూరు పాఠశాల ఉపాధ్యాయుడు రేవూరి రవీందర్‌రెడ్డి బుదవారం పదవీవిరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ముందుగా ఉపాధ్యాయుడిని మెమోంటోలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంప్రసాద్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అబ్దుల్‌గఫర్, పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు ఎం.ఎ.అజీజ్, పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి మహేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి పోలోజు బిక్షపతి, ఉపాధ్యాయులు పరుపాటి సుధాకర్‌రెడ్డి, అచ్చయ్య, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పీపల్‌పహాడ్‌లో దివీస్ నోటు పుస్తకాల పంపిణీ

*చౌటుప్పల్, ఆగస్టు 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివీస్ యాజమాన్యం రూ.4,14 లక్షలతో సమకూర్చిన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, సైండిల్స్‌ను బుధవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.గీతారెడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎం.అనిత, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సాగర్, కారోబార్ దానయ్య, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.




## మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం

కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**ములుగు క్రైమ్ (వెంకటాపురం), ఆగస్టు 28, ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల వల్ల భవిష్యత్ అందకారం అవుతుందని కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు అన్నారు. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ర్యాలీ నిర్వహించి, అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో మానవ హక్కుల నాయకులు క్రిస్టియన్ దాస్, జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనిన, సూపర్ వైజర్ చంద్రకళ, జిల్లా పిల్లల సంక్షేమ అధికారులు ఓంకార్, హరికృష్ణ, సంజీవ్ పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వల్ల యువతకు జరిగే నష్టాల పై సదస్సులో పాల్గొన్న నాయకులు మాట్లాడారు. యువత ఉన్నత విద్యపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు అవరోదించాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడి భవిష్యత్ అందకారం లోకి నెట్టుకోవద్దని యువతకు తెలియజేసారు. నేటి యువత దేశ భవిష్యత్‌కు దిక్సూచి అన్నారు. ఏజెన్సీలో గంజాయ్ రోజు రోజుకు గ్రామాల్లోకి మహమ్మారిలా వ్యాపించి కుటుంబాలను చింద్రం చేస్తుందని సభలో నాయకులు వాపోయారు. చెడు వ్యసనాలకి అలవాటు పడి కుటుంబా నికి భారం కావొద్దని యువతకు సూచించారు. మత్తు పదార్థాలు సరఫరా చేసేవారి సమాచారంపోలీస్ అధికారులకు తెలియజేయలన్నారు. ఈసదస్సులోవాజేడు,వెంకటాపురం, యువత, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబందనలు పాటించాలి

-సిఐ రాజ్‌కుమార్‌గౌడ్



**మరిపెడ,ఆగస్టు28,ప్రభాతవార్త** వ్యాపారస్తులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబందనలు పాటించాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్ వ్యాపారస్థులను హెచ్చరించారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని ప్రధాన రహదారిపై దుకాణాలు నిర్వహిస్తున్న వాటిని తొలగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వ్యాపారస్తులు తమ షాపుల్లోనే వ్యాపారాలు నిర్వహించుకోవాలని, రోడ్లపైకి వచ్చి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందిని కలిగించవద్దని సూచించారు. ఏ వ్యాపారస్థులైనా రోడ్డు నియమాలను పాటించాలని లేనియెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిఐ వెంట మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్సైలు సతీష్, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మృతుకుటుంబానికి బియ్యం అందజేత

*దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త*

మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన జనగాం నవీన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని బుదవారం నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ పరామర్శలో నాయకులు కుమారస్వామి, గోగుల ప్రకాష్‌రెడ్డి, కామ శోభన్‌బాబు, పాలడుగుల రాజయ్య, బొడిగె చిరంజీవి, ఆడెపు గోవర్ధన్, కొత్తకొండ రవివర్మ, రంపీస శివాజీ, గాదెం ఎల్లయ్య, గడ్డ కిషన్, చొప్పరి స్వామి, రెడ్డి అశోక్, జనగాం మహేష్, నేదురు రాజశేఖర్, కొత్తపెల్లి సుధాకర్, ఎలకంటి రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో....భక్తుల అవస్థలు...?





**తాగునీరు లేదు, స్నానానికి సరిపడా నల్లాల్లేవు**

**నిమ్మకు నీరెత్తిన్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు**

**గద్దెలపై నీడ లేక ఎండలోనే భక్తులు మొక్కులు**

**విడిది గృహాల వైపు చూడని ఎండోమెంట్ అధికారులు**

**మేడారం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** నిరంతరం దేవతలకు మొక్కులు చెల్లించే భక్తులు రోజు రోజుకు పెరుగుతున్నారు. గతంలో బుధ, గురు , ఆది ఈ మూడు రోజులు బాగా వచ్చేవారు. కానీ ఇప్పుడు మాత్రం ఆదివారం లక్షల్లో వస్తున్నారు. గద్దెల ప్రదేశం, ఐటీడిఏ క్యాంపు కార్యాలయం, ఆర్టీసీ జైజంక్షన్, జంపన్నవాగు, చిలకలగుట్ట ఏరియాల్లో విశ్రాంతి తీసుకొని వంటావార్పు చేస్తున్నారు. ఇసుక పోస్తే రాలని విధంగా భక్తులు ఉంటున్నారు. దూరపు జిల్లాల నుండే కాకుండా పొరుగు దేశాల పర్యాటకులు వస్తున్నారు.

**తాగునీరు ఏర్పాటులో ఆర్‌డబ్ల్యూఎస్ నిర్లక్ష్యం:**



మేడారం వచ్చిన భక్తులకు త్రాగునీటిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏర్పాటు చేయడం లేదు. భక్తులు ఇబ్బందులు పడుతూ వాటర్ ప్లాంట్ల వద్ద నీటిని కొనుగోలు చేసుకొని దాహం తీర్చుకుంటున్నారు. అంటే వాటర్ ప్లాంట్ నిర్వాహకుల వద్ద ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎంతెంత కమిషన్ తీసుకుంటున్నారో అందుకనే వాటర్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదు. భక్తులు ఉన్న ప్రదేశాల్లో ఇబ్బందులు తప్పడంలేదంటున్నారు. మెయిన్ జాతరలోనే అరకొరగా చేసి చేతులు దులుపుకున్నారు. మంత్రులు పదే పదే చెప్పినప్పటికీ ఇష్టారాజ్యంగా చేస్తూ వారి మాటలు గాలికి వదిలేశారు. పెద్ద జాతరలో కోట్లాది మంది భక్తులు దాహంతో అల్లాడి పోయారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొంది. మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ మేడారం సందర్శించిన సందర్భంగా తాగునీరు లేక వాటర్ క్యాన్లు కొనుగోలు చేసుకొని పట్టకెళ్లుండగా చూశారు. అధికారుల వ్యవహారం పై గట్టిగా చర్యలు తీసుకోకపోవడమే కారణంగానే ఇలా జరుగుతుందని భక్తులు ఆరోపిస్తున్నారు.

**గద్దెలపై బరకాలు లేవు, ఎండ, వానలోనే భక్తులు :**

గద్దెలపై బరకాలు లేవు, సగం వరకే ఉన్నాయి. సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన మేడారం ఈవో వరంగల్‌లో మకాం వేశారు. గుమస్తా సూపరిండెంట్లు సైతం పట్టణంలోనే మకాం వేసి ఉన్నారు. భక్తుల సమస్యలను పట్టించుకోవడం లేదు. గద్దెలపై బరకాలు లేక ఎండకు ఎండుతూ , వర్షానికి తడుస్తూ భక్తులు మొక్కులు చెల్లిస్తున్నారు. ఈ విషయం మంత్రి, కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చూసి చూడనట్లు ఉన్నారు. అందువల్లే మేడారం ఈవో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**జంపన్నవాగు వద్ద స్నానాలకు నల్లాల్లేవి ..?**

జంపన్నవాగు వద్ద భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు నల్లాల్లేవి అని వేలాది మంది భక్తులు ప్రశ్నిస్తున్నారు. వాగుకు అటు, ఇటు ఒక్కొక్కటి మాత్రమే నల్లాలు ఏర్పాటు చేశారు. ఆదివారం రోజు ఇసుక వేస్తే రాలని విధంగా లక్షల్లో భక్తులు వస్తారు. సరిపడ నల్లాలను అధికారులు ఏర్పాటు చేయలేదు. ఒక్కటే నల్లా కింద భక్తులు స్నానాలు చేస్తున్నారు. పిల్లలు, పెద్దలు, మహిళలు ఒక నల్లా కిందే స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్‌ఐ అధికారులు పట్టించుకోకపోవడమే కారణమంటున్నారు. స్థానిక ఎంపిడివో, తహసీల్దార్లు సైతం జంపన్నవాగును సందర్శించి భక్తులు పడే ఇబ్బందులను పరిశీలించకపోవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా భక్తుల ఇబ్బందులను గ్రహించి సరిపడ నల్లాలను ఏర్పాటు చేయాలని పలు జిల్లాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు కోరుతున్నారు.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## గిరిజన గ్రామ కమిటీ ఎన్నిక

*ఏటూర్‌నాగారం,ఆగష్టు 28,ప్రభాతవార్త:*



ఏజెన్సీ కేంద్రంగా గిరిజన గ్రామమైన ఆకులవారి ఘన్‌పూర్‌లో స్థానికంగా ఉండే గిరిజన తెగలు, కోయ, నాయకపోడు, ఎరుకుల, లంబాడీ స్థానిక గిరిజన ప్రజల యొక్క విద్య, వైద్యం, ఉపాధి వంటి ఐటిడి ద్వారా అందే అభివృద్ధి ఫలాలు స్థానిక గిరిజన ప్రజలకు అందే విధంగా బుధవారం నూతన గిరిజన సంఘంను ఎన్నుకోవడం జరిగింది. గిరిజన గ్రామ కమిటీ అధ్యక్షులుగా గండేపల్లి సత్యం, ఉపాధ్యక్షులుగా జగన్నాథం, నాగసాగర్, సునావత్ బలరాం నాయక్, ఈక మహాలక్ష్మీ,సుల్తాన్, లావణ్య, ప్రధాన కార్య దర్శులుగా కొప్పుల సరిత, తెల్లం నాగమణి, పలకగంగ, ప్రచార కార్య దర్శులుగా కేంసర్తి రమేష్, సునాబాద్, భరత్, జాక రాజు, కోశాధికారిగా గుమ్మడి కళ్యాణ్, పులిసి రాధిక, గౌరవ సలహాదారులుగా ఈసం రాంమ్మూర్తి, గండేపల్లి నర్సయ్య, ఈసం రాజు మరియు కమిటీ సభ్యులుగా ఆర్‌కె. సమ్మయ్య, రాణి వేణి రాజు, గంప కిరణ్, సగవత్ కిరణ్, దిగిని నవీన్, దిగిన ప్రవీణ్, గుంటి హరీశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ఏర్పాటు అనంతరం గిరిజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు గండేపల్లి సత్యం మాట్లాడుతూ ఐటిడిఏ కేంద్రంగా గిరిజన గ్రామమైన ఆకులవారి ఘన్‌పూర్‌లో నివసిస్తున్న గిరిజన ప్రజల అభివృద్ధి వైపుగా వెళ్లలేక పోతున్నారని, ఇప్పటి వరకు మా గ్రామంలో గిరిజన ప్రజలకు నాణ్యమైన విద్య, మోడల్ స్కూల్స్‌ల విషయంలో గానీ, పోడు భూముల హక్కు పత్రాలు, రోడ్డు సౌకర్యం, అసైన్మెంట్ పట్టాల విషయంలో గానీ గ్రామ ప్రజలు వెనుకబడి ఉన్నామని అన్నారు. ఐటిడిఏ ద్వారా నిరుపేద గిరిజన ప్రజలకు అందే అభివృద్ధి ఫలాలు అదే విధంగా కృషి చేస్తామని గండేపల్లి సత్యం అన్నారు.

## కవితకు బెయిల్ నైతిన విజయం..

**మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి**

*పరకాల, ఆగస్టు 28, ప్రభాతవార్త*





ఎమ్మెల్సీ కవితకు బేయిల్ రావడం నైతిక విజయమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసి ఊరట కల్పించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న కవితను ఇతర సామాన్య ఖైదీల మాదిరిగానే చూడటం పట్ల న్యాయస్థానం కూడా తప్పుబట్టిందన్నారు. ఈ కేసులో కవిత కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కవిత చేయని తప్పుకు బలి చేశారంటూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం పాలసీలో ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ కక్షతో దర్యాప్తు సంస్థలు పెట్టిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆధారాల్లేని కేసులో ఐదు నెలలు జైలులో ఉంచడం బాధాకరని, సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

## దామెరలో ఘనంగా పోచవ్వ తల్లి బోనాలు

**-కిటకిటలాడిన భక్తులు**



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి :** మండలంలోని దామెర గ్రామంలో పోచవ్వతల్లి బోనాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని భక్తులు డప్పు సప్పుళ్ళతో నృత్యాలతో కోళ్ళుగొర్ల మేకలతో నైవేద్యంతో ప్రదర్శ చేస్తూ ఘనంగా నిర్వహించి తన మొక్కలను పోచవతల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ .. హైద్రాబాద్‌లోని గోల్కొండలో ప్రథమ బోనం అనంతరం వరంగల్, కరీంనగర్‌వివిధ ప్రాంతాలలో జరుపు కుంటామని ఈ బోనాలు అనవధిగా జరుపుకుట్టున్నమని అదే క్రమంలోని దామెర గ్రామంలో బుధవారం రోజున భక్తులతో అమ్మవారి ఆలయం కిటకిటలాడగా భక్తులు వేలసంఖ్యలో పాల్గొనడం ఆనందదాయమని భక్తులు అన్నారు. అలాగే శ్రావణమాసంలో జరిగే పోచవ్వతల్లిదీవెనలు పిల్లపాలలు చల్లంగా ఉండాలని పండుగసప్రతి కుటుంబసభ్యులతో వెళ్ళి మొక్కలు అమ్మవారికి బోనాలతో ఆనవాయితీగా వస్తుందని భక్తులు గొర్రె సురేష్,గొర్రె గణేష్, గొర్రె శ్రీనివాస్, కొమురయ్య, ఎల్లమ్మ తదితరులు తెలియజేశారు.

## ఎలక్ట్రిక్ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలి

*తొర్రూరు,ఆగష్టు 28,ప్రభాతవార్త*

ఇటీవల నూతనంగా మార్కెట్‌లోకి వచ్చిన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం తొర్రూరు పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఎడిఎంఎస్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ షోరూమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాల నుండి పల్లెల వరకు పెట్రోల్,డీజిల్ వెహికిల్స్‌ను తలదన్నే రీతిలో అన్ని సౌకర్యాలతో ఎలక్ట్రిక్ వెహికిల్స్ ముందుకు దూసుకుపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతి రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మండల,పట్టణ పార్టీల అధ్యక్షులు సుంచు సంతోష్,సోమరాజశేఖర్,తొర్రూరు ఎడిఎంఎస్ షోరూం ప్రొప్రైటర్ సలుగు రేణుక,డైరెక్టర్ కొమ్మనబోయిన మౌనిక,మున్సిపల్ కౌన్సిలర్ గజానంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,నరేందర్ రెడ్డి,వెంకటనారాయణ గౌడ్,అచ్చిరెడ్డి,ధరావత్ సోమన్న,కిషన్ యాదవ్,వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేరుకు మాత్రమే ఎం.బి.బి.ఎస్ వైద్యురాలు


**వైద్యం చెసేదంతా బి.ఎ.ఎం.ఎస్ వైద్యుడు**

**ప్రజలను మోసం చేస్తున్న ఒ ప్రైవేట్ వైద్యుడు**

**బయ్యారం కేంద్రంలో వైద్యుడి నిర్వాకం**

**మహబూబాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో ప్రైవేట్ ఆసుప్రతుల యజమానులు అర్హతకు మంచి వైద్యం చేస్తూ సామాన్య ప్రజల నుండి అందినకాడికి దోచుకుంటూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలకేంద్రంలో శ్రీరామ క్లినిక్ నిర్వహిస్తున్న వైద్యుడు బి.ఎ.ఎం.ఎస్ అర్హత ఉండి ఎం.బి.బి.ఎస్ హోదాలో పెషంట్లను పరిక్షించి మందులను రాస్తున్నాడు. అయితే పేరుకు మాత్రం ఎం.బి.బి.ఎస్ అర్హత ఉన్న వైద్యురాలి పేరు పెట్టుకొని మొత్తం బి.ఎ.ఎం.ఎస్ వైద్యుడే ఎం.బి.బి.ఎస్ వైద్యం చేస్తున్నాడు. అసలు బి.ఎ.ఎం.ఎస్ వారు చేసే వైద్యం ఆయుర్వేదిక్ మాత్రమే చేయాలి కాని ఇక్కడ దానికి విరుద్ధంగా అలోపతి(ఇంగ్లీష్)మందులు రాస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆసుపత్రిలో సరైన వసతులు




కూడా లేవని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా ఇటీవల డియంహెచ్వో సదరు వైద్యునికి నోటీసులు కూడా జారీ చేసినట్లు సమాచారం. అయినా తన తీరు మార్చుకోకుండా నాకు ఎవరు అడ్డుచెప్పేవారు లేరనే రీతిలో వ్యవహరిస్తున్నాడు. గత కొద్దిరోజుల క్రితం వైద్యం వికటించి ఒ బాలుడు మరణించడం కూడా ఈ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. సదరు వైద్యునిపై బాలుని మండలమైన కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ నిబందనలకు తుట్లూపొడుస్తూ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న సదరు వైద్యునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**జిల్లా వైద్యాధికారి వివరణ:**

ఇట్టి విషయంపై డియంహెచ్వో జి.మురళిధర్‌ను వివరణ కోరగా బి.ఎ.ఎం.ఎస్ అర్హత ఉన్న వారు కేవలం ఆయుర్వేదిక్ మందులు మాత్రమే ఇవ్వాలని ఎం.బి.బి.ఎస్ తరహాలో మందులు ఇవ్వడం చట్టవిరుద్ధం అన్నారు. సదరు ఆసుపత్రి వైద్యుని నిర్వాకం నా దృష్టికి రాలేదని విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.



## కంట్రోల్‌రూంకు వచ్చిన ప్రతి పిర్యాదును నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



**మహబూబాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంకు వచ్చిన ప్రతి పిర్యాదును నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా వైద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంను తనిఖీచేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్ రూంలో రిజిస్టర్‌లను పరిశీలించి జిల్లాలోని పలు ప్రాంతాల్లో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిర్యాదు వచ్చిన ప్రాంతంలో వైద్యుసిబ్బందిని అప్రమత్తం చేసి నమోదైన ప్రాంతంలో సిబ్బంది వ్యాదుల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సి లలో అవసరమైన మెడిసిన్‌ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్స వ్‌టోప్పో, వైద్యాధికారి డాక్టర్ జి.మురళిధర్, ఉప వైద్యాధికారి ప్రమీల, ప్రొగ్రాం అధికారులు ఉన్నారు.

## రౌడీషీట్స్‌ను పున: పరిశీలించాలి

**జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ ఐపిఎస్**

**ములుగు క్రైమ్, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. గత నెలతో పోలిస్తే పరిష్కరించబడిన కేసుల వివరాలను అడిగి తెలుసుకుని పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దొంగతానాలు ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూడాలని ఇందుకోసం ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలను అమర్చాలని ఇప్పటికే చాలా చోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చగలిగామని నేర పరిశోధన, నేర నిరూపణలో సీసీటీవీలో పాత్ర చాలా ప్రాముఖ్యం కలిగి ఉన్నదని ఎస్పీ తెలియజేశారు. రౌడీషీటర్ గా నమోదయి తన తప్పును తెలుసుకొని గత కొన్ని సంవత్సరాలుగా మంచి ప్రవర్తనను కలిగి ఉన్న రౌడీ షీట్లపై పున: పరిశీలించాలని గంజాయి తరలించే లేదా అమ్మే వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేసామని పట్టుబడిన వారిపై నార్కోటిక్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ మహేష్ బిగితే ఐపీఎస్, ఏఎస్పీ ఏటూరునాగారం శివం ఉపాధ్యాయ ఐపీఎస్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ ములుగు రవీందర్, డిఎస్పీ డిసిఆర్బి రాములు, సిఐ ములుగు శంకర్, సిఐ పస్రా రవీందర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్, సిఐ వెంకటాపురం కుమార్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటాపూర్ సతీష్, ఎస్సై పసర కమలాకర్, ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై ఏటూరునాగారం తాజుద్దీన్, ఎస్సై మంగపేట టీవీ సూరి, ఎస్సై వాజేడు హరీష్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, డిసిఆర్బి ఎస్ఐ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ దివాకర పర్యటన

**మండల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి...కలెక్టర్ ధివాకర**

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

కన్నాయిగూడెం మండలంలో ఈ నెల30వ తేదిన తెలంగాణ రాష్ట ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పర్యటన సందర్బంగా మండలంలో ములుగు కలెక్టర్ దివాకర టియస్ పర్యటించారు. గుట్టలగంగారం వద్దగల చొక్కరావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్, తుపాకులగూడెం వద్ద సమ్మక్కసాగర్ ప్రాజెక్టలను పరిశీలించారు. అలాగే తుపాకులగూడెం వద్ద గిరిజన అశ్రమ పాఠశాలను, మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖి చేసి విధ్యార్థులసమ్యలను అడిగితేలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మట్లాడుతూ మండలంలో అధికారులు ప్రజాలకు పాద్యాయులు విధ్యార్థుల కుఅందుబాటులో ఉండలని సూచించారు. కలెక్టర్ దివాకర టియస్ వెంట మండల అధికారులు ఉన్నారు.

## రుద్రేశ్వరస్వామి, భద్రకాళి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

ప్రముఖ దేవాలయాలైన హనుమకొండలోని వేయిస్థంబాల గుడి, వరంగల్‌లోని భద్రకళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ బుధవారం దర్శించుకున్నారు. హనుమకొండ వరంగల్ వరంగల్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ముందుగా హనుమకొండలోని వేయిస్థంబాల గుడిలో శ్రీరుద్రేశ్వరస్వామిని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులతో కలిసి దర్శించుకునేందుకు రాగా జల్లి అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వేదంమ్రంఓతచ్చరణలతో ఆలయంలోనికి తీసుకెళ్లగా ఆలయంలో రుద్రేశ్వరస్వామి గవర్నర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వైద్య సేవల్లో నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

**ఆసుపత్రిలో ధరల పట్టిక లేదని ఆగ్రహం**

**బాలాజీ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ రాహూల్ శర్మ**

**తరచూ ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేయాలని ఆదేశాలు**



**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల బాలాజీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ బుధవారం తనిఖీ చేశారు. ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవల ధరల పట్టికను ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాహూల్ శర్మ ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం లేదని, రోగులు సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా అధిక ఫీజులు తీసుకుంటూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. అర్హతలు లేని వారు వైద్యుల రూపంలో జనాల ప్రాణాలతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధరల పట్టిక ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినా కానీ ఎందుకు ఏర్పాటు చేయలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సేవల్లో నిబంధనలు పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారివెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణ రావు, ఆర్డీఓ మంగీలాల్, తహశీల్దార్ ఏ.నాగరాజు, స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, పిహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

## పట్టా భూమిని అక్రమించి గుడిసెలు వేశారు

**ఖమ్మం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

తన పట్టా భూమిలో గుడిసెలు వేసి తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారని భూ యజమాని వేజళ్ల సురేష్‌కుమార్ తెలిపారు. కొంత మంది పేదల ముసుగులో స్ధానికేతర అరాచక శక్తులను పోగేసి పట్టా భూములు అక్రమిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన తెలిపారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు బుధవారం చేసిన విలేకరుల సమావేశంలో వెజళ్ల సురేష్ కుమార్ మాట్లాడుతూ తాను పోతుల వెంకటేశ్వర్లు, సీతయ్య అనే వ్యక్తుల నుంచి సర్వేనెం.148లో మూడు ఎకరాల ఎనిమిది కుంటలు, సర్వేనెం.149లో ఐదు ఎకరాలను కొనుగోలు చేశానని చట్టబద్ధంగా లే అవుట్ అనుమతులు తీసుకున్నానని ఇందుకు గాను రూ.30లక్షలు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించానని ఆయన తెలిపారు. కొద్ది రోజులుగా భూదాన్ ల్యాండ్ పేరుతో భూములు అక్రమించిన స్ధానికేతరులు దానిని ఒక వ్యాపారంగా మార్చుకుని పక్కనే ఉన్న నా భూమిలో గుడిసెలు వేసి విక్రయిస్తూ తాను అడ్డుకుంటే అసాంఘిక శక్తులతో దాడులు చేయిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిన కారణంగా తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని ఇకనైనా పోలీస్, రెవిన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో దిరిశాల వెంకటేశ్వరరావు, బండి జయకిషోర్ పాల్గొన్నారు.

## మంత్రితో కలిసి గవర్నర్‌కు స్వాగతం పలికిన మేయర్, కలెక్టర్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ హన్మకొండ, వరంగల్ జిల్లాల పర్యటనకు విచ్చేసిన సందర్భంగా వివిధ కార్యక్రమాలకు హాజరవుటకు గాను హెలికాప్టర్లో గ్రేటర్ వరంగల్‌కు వచ్చిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హెలిపాడ్ వద్ద పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి.. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ రాజయ్య, శాసనసభ్యులు, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్.నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

## వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితను కలిసిన నన్నపునేని



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కవిత మంగళవారం అత్యున్నత న్యాయస్థానంలో బెయిల్ మంజూరు అయి జైలు నుంచి విడుదలైన సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అలాగే ఎమ్మెల్సీ కవితను బుధవారం ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. అనంతరం వారు భవిష్యత్తు కార్యాచరణ పార్టీ అంతర్గత విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ నేతలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించేది ఎప్పుడు..

### క్రింది స్థాయి అధికారులు మొకాలడ్డు...

### చెల్లింపుల కోసం జిల్లా స్థాయి అధికారులు విముఖం...

### గ్రామస్థాయి అధికారుల విముఖం..

**చిట్యాల, ఆగస్టు 28, ప్రభాతవార్త**

అభివృద్ధి పనుల కోసం అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసినప్పటికి, బిల్లుల చెల్పింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. వచ్చే బిల్లులు వడ్డీలతో కలిసి చెల్లిస్తే సరిపోతుందనీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను అప్పటి ప్రభుత్వం మరల్చి తమ ఖాతాలో వేసుకొని వాడుకున్న విషయం తెలిసిందే, గ్రామాలకు మంజూరైన అభివృద్ధి పనులను, జిల్లాస్థాయి అధికారులు ఆదేశాలతో వదిలివేయకుండా మాజీ సర్పంచులు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులను పూర్తి చేశారు. పనులు పూర్తి చేసి, ఏండ్లు గడుస్తున్న అభివృద్ధి పనుల నిధులు చెల్లించకపోవడం తీవ్ర నిరాశతో ఉన్నారు. అయితే ఇటీవల మండలానికి చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాత బిల్లుల కోసం జిల్లా స్థాయి అధికారుల వద్దకు వెళ్ళి మొరపెట్టుకున్నారు. స్పందించిన జిల్లా స్థాయి అధికారులు బిల్లులకు సంబంధించిన ఎంబిలు చెక్కులను తయారుచేసుకొని దరఖాస్తులు సమర్పించాలని గ్రామపంచాయతీలను ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది జిల్లాస్థాయి అధికారుల ఆదేశాలతో చెక్కులను సిద్దం చేసే పనుల్లో నిమగ్నం అయ్యారు. అయితే గతంలో ఇచ్చిన చెక్కులు చెల్లబోవని, తిరిగి చెక్కుల తేదీలను మార్చి పంపవలసిందిగా అధికారులు సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాలతో తమ బిల్లులు వస్తాయని ఎదురుచూసిన మాజీ సర్పంచులకు కిందిస్థాయి అధికారులు మోకాలు అడ్డుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దేవుడు వరమిచ్చినా...! పూజారి అడ్డుకున్న చందంగా తయారైంది మండల అధికారుల తీరు మండల స్థాయి అధికారుల ఆదేశాలు లేకుండా బిల్లులు ఎలా చెల్లిస్తారనే హుంకులు జారీ చేస్తున్నట్లుగా తెలుస్తుంది. అయితే బిల్లుల కోసం త్వరగా చెక్కులు తయారుచేయాలని ఆగ్రహించిన ఓ వార్డు సభ్యుడు గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బందినీ పంచాయతీ కార్యాలయంలో ఉంచి తాళం వేసినట్లు తెలుస్తుంది. జిల్లాస్థాయి అధికారులు బిల్లులు చెల్లించులకు, అనుమతులు ఇచ్చిన మండల స్థాయి అధికారులు తమకు సమాచారం ఇవ్వకుండా ఏలా బిల్లులు, చెక్కులు తయారు చేస్తారని మండల స్థాయి అధికారులు తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. అధిక వడ్డీ రేట్లుకు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులను పూర్తి చేస్తే తమకు తిరిగి అప్పులే మిగిలే ప్రమాదం ఉందని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పెండింగు బిల్లులు చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులను వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

**పని భార మంతా పంచాయతీ కార్యదర్శులకే...!!!**

సర్పంచుల పదవి కాలం ముగిసి నెలలు గడుస్తున్నప్పటికి సర్పంచులు లేకపోవడం వల్ల పని భారం అంతా పంచాయతీ కార్యదర్శులపైనే పడింది. స్పెషల్ ఆఫీసర్లు వారానికి ఒకసారి అయినా గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. సమావేశాలకు మినహా స్పెషల్ ఆఫీసర్‌లు గ్రామపంచాయతీకి వచ్చి కుర్చీల్లో కూర్చున్నా దాఖలాలు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



## తెలంగాణ గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నాయిని



**ప్రభాతవార్త- సుబేదారి:**

వరంగల్ మహానగర పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మని ఎన్‌ఐటిలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అంతకు ముందు వరంల్ నగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో గ్రౌండ్‌లో ఘన స్వాగతం పలికారు.

# వానకాలం సీజన్‌లో అందని సాయం

### పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్నరైతులు

### రెండో విడత ఎరువులపైన డబ్బులు అందేనా?

**పరకాల- ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం చెప్పిన మేరకు పంట రుణాలను మాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం ఎప్పుడు అందిస్తుందోనని రైతులు ఎదురు చూస్తున్నారు. వానకాలం సాగు మొదలై రెండు నెలలు కావస్తున్నా రైతు భరోసా పథకం అమలు ఊసే లేదు. రైతులు పెట్టుబడుల కోసం బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటుండగా అందుకు వీలు లేని వారు ప్రైవేటు అప్పులపై ఆధారపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 వానకాలం సీజన్ నుంచి రైతు బంధు పథకాన్ని అమలు చేయడం ప్రారంభించింది. ఎకరాకు ఐదు వేల రూపాయల చొప్పున రెండు సీజన్లలో 10వేల రూపాయలు పెట్టుబడి సాయంగా అందిస్తూ వచ్చింది. గడిచిన ఆరు సంవత్సరాలలో వానాకాలం, యాసంగి సీజన్లలో 12 సార్లు రైతులకు క్రమం తప్పకుండా పెట్టుబడి సాయాన్ని అందించింది. 2023- 2024 సాయంగిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతు బంధు పథకం కింద ఎకరాకు ఐదు వేల రూపాయల చొప్పున పెట్టుబడి సారంగా అందించారు.

**-రైతుల నుంచి అభిప్రాయాల సేకరణ....**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎకరాకు ఒక్కో సీజనల్‌కు 7500 రూపాయల చొప్పున 15వేల రూపాయలు పెట్టుబడి కోసం అందిస్తామని హామి ఇచ్చింది. బీఆర్ఎస్ హయాంలో రైతు బంధు పథకం దుర్వినియోగం జరిగిందని సాగులో లేని భూమికి, వెంచర్లుగా మారిన భూములకు, వందలాది ఎకరాలు ఉన్న బడాబాబులకు రైతుబంధు సహాయాన్ని అందించారని విమర్శలు వచ్చాయి. ధనవంతులు ఎగువ మధ్యతరగతి వారికి భూస్వామ్యులకు మాత్రమే రైతు బందు సహాయంలో పెద్ద మొత్తం ముట్టిందని చిన్న రైతులకు ఈ పథకం కింద దక్కింది తక్కువేననే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రైతు భరోసా సహాయాన్ని ఎన్ని ఎకరాల భూమి ఉన్న వారికి ఇవ్వాలన్న విషయంలో అన్ని గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి రైతు అభిప్రాయాలను తెలుసుకున్నారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయం తీసుకోకపోవడంతో రైతు భరోసా సహాయం వానకాలం సాగు ప్రారంభం అయినా అందలేదు. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా ఎకరాకు 7500 రూపాయలు పెట్టుబడి సాయంగా ఇస్తే రైతులకు లబ్ధి చేకూరుతుంది. ఎన్ని ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతు భరోసా పథకం ఇవ్వాలి అన్న విషయంలో ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకొని కారణంగా పెట్టుబడి సాయం ఇంకా రైతులకు అందడం లేదు. రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ప్రస్తుతం రైతు భరోసాపై దృష్టి సారిస్తుందని, రైతులు ఆశిస్తున్నారు. నెలాఖరులోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే రెండో విడత ఎరువులు క్రిమీసంహారక మందులు కొనుక్కోవడానికి అయినా ప్రభుత్వ సాయం ఉపయోగపడుతుందని రైతులు ఆశిస్తున్నారు.



## గవర్నర్‌ను కలిసిన జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు

**ప్రభాతవార్త- సుబేదారి:**

తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.



# గవర్నర్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పూర్తి

## -అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
గవర్నర్ పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జనగామ మండలంలోని ఒబుల్‌కేశ్వాపూర్‌లో పర్యటించనున్న సందర్భంగా బుధవారం సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన ప్రణాళికాబద్ధంగా కొనసాగేందుకు దేవాలయంలో, ఆడిటోరియంలో పనులు పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రగవర్నర్ నేడు (గురువారం) మధ్యాహ్నం ఒంటిగంటకు గ్రామానికి చేరుకుంటున్నందున కోలాట బృందంతో ఆలయంలోకి స్వాగతం ఉంటుందన్నారు. అనంతరం దేవాలయంలో దైవదర్శనం చేసుకుంటారని, ఈసందర్భంగా మొక్కలు నాటనున్నట్లు తెలియచేశారు. స్వయం సహాయక బృంద సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది, ఈకార్యక్రమంలో పాల్గొంటారని, గ్రామ ప్రొఫైల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో సరిత, పంచాయతీ అధికారిణి స్వరూప, డీఈవో కె.రాము, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి జయంతి, బీసీ సంక్షేమ అధికారి రవిందర్, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి స్ఫూర్తి కావాలి

## -మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

*జనగామ టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :*



నేడు ప్రజాసమస్యల పరిష్కారానికి స్ఫూర్తి కావాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. సీపీఐ జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో నాటి కరెంటు మృతవీరుల సంస్మరణ సభ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సభలో మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజలపై ప్రభుత్వాలు అక్రమంగా భారాలు మోపడాన్ని ప్రభుత్వం కరెంటు కోతలతో ఇబ్బందులు పెడుతూనే మరోవైపు విపరీతంగా కరెంటు చార్జీలు పెంచిన దానికి నిరసనగా కమ్యునిస్టు పార్టీలు ఏకమై పెంచిన చార్జీలు తగ్గించాలని 2000, ఆగస్టు 28వ తేదీనాడు ఛలో హైదరాబాద్‌కు పిలుపునివ్వడంతో నాటి ప్రభుత్వం ఉద్యమకారులకు ఏకపక్షంగా పోలీసులు కాల్పులు జరపడంతో యువ కిశోరాలు అయిన కామ్రేడ్ బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ పోలీసు తూటాలకు బలై అక్కడికక్కడే మరణించారన్నారు. ఆ పోరాటంలో వందలాది మందికి గాయాలై తూటాలు తగిలి క్షతగాత్రులుగా ఆస్పత్రి పాలయ్యారని, నాటి మృతవీరుల పోరాట ఫలితంగా గత 20సంవత్సరాలుగా కరెంటు చార్జీలు పెంచకుండా ఆగాయని తెలిపారు. నాటి పోరాట ఫలితంతో సాధించిన విజయాలను స్మరించుకుంటూ నేటి పరిస్థితులకు అనుకూలంగా ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాట కర్తవ్యాలను ప్రజలు రూపొందించుకోవాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. సభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ అనిల్, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మంగళంపల్లి జనార్దన్, జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ పైస రాములు, గొలనుకొండ నాగరాజు, ప్రభాకర్, తిప్పారపు తులసి తదితరులు పాల్గొన్నారు.

# చిట్టిబాబుకు ఆర్థికసాయం అందజేత

*బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :*



వీఎస్ఆర్ నగర్ గ్రామ నివాసి అయిన కాలియా చిట్టిబాబు భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ నాకుడు వెంకటచారి వారి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి చిట్టిబాబుకు రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కట్కూరు, వీఆర్ఎస్ నగర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాను గ్రామస్థాయిలో అమలుచేయాలి

*పాలకుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త :*



హైడ్రాను గ్రామస్థాయిలో అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకుడు జీడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా రమేష్‌రాజా మాట్లాడుతూ చెరువులు, కుంటలు, సహజ వనరుల పరిరక్షణ కోసం హైడ్రాను గ్రామస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని, రియల్‌ఎస్టేట్ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, చెరువులకు, కుంటలకు శాలిలైట్ సర్వేచేసి హద్దులు నిర్ణయించాలని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు పెరిగాయని, ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల రక్షణకోసం పార్టీ పోరాటాలు నిర్వహించిందని, భవషనయత్‌లో పోరాటాలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లన్న, పొలాస సోమన్న, దుస్సా శివప్రసాద్, కొనకటి కళింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కవితకు బెయిల్ మంజూరుపట్ల హర్షం

*పాలకుర్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా మండలకేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సుప్రీం ధర్మాసనం కవితకు బెయిల్ ఇవ్వడం సంతోషకరం అని, న్యాయం, ధర్మమే గెలిచిందన్నారు. తుది తీర్పులోనూ కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు తీర్పును కించపరిచేలా కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. చీకటి ఒప్పందాలు, మతలబులు సీఎం రేవంత్‌రెడ్డికి బాగా తెలుసునని, తాము ఉద్యమకారులం న్యాయబద్ధంగా పోరాడుతామని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో కడుదుల కరుణాకర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పాము శ్రీను, పార్టీ ఉపాధ్యక్షులు ఎడవల్లి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్బాస్ అలీ, పాపారావు, శ్రీకాంత్, నాగేశ్వర, యాకూబ్, వెంకట్, శోభన్‌బాబు, శ్రీనివాస్, వాసు, పార్టీ నాయకులు యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# బషీర్బాగ్ విద్యుత్ అమరవీరులకు జోహార్లు


*బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :*



సీపీఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజు విద్యుత్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ మాట్లాడుతూ ప్రజలపై ప్రభుత్వాలు అక్రమంగా భారాలు మోపడాన్ని ప్రభుత్వం కరెంటు కోతలతో ఇబ్బందులు పెడుతూనే మరోవైపు విపరీతంగా కరెంటు చార్జీలు పెంచిన దానికి నిరసనగా కమ్యునిస్టు పార్టీలు ఏకమై పెంచిన చార్జీలు తగ్గించాలని 2000, ఆగస్టు 28వ తేదీనాడు ఛలో హైదరాబాద్‌కు పిలుపునివ్వడంతో నాటి ప్రభుత్వం ఉద్యమకారులకు ఏకపక్షంగా పోలీసులు కాల్పులు జరపడంతో యువ కిశోరాలు అయిన కామ్రేడ్ బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ పోలీసు తూటాలకు బలై అమరులైనారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రామగుండం అశోక్, తాడూ వెంకటప్ప, పొన్నాల రాజవ్వ, బడంగల్ బలరాములు, కంత్రి ఐలయ్య, సులోచన, కుమ్మరి గున్నమ్మ, కామిని మాధవి, అమ్రాజు లక్షీనమ, మాచర్ల జయవ హమ్రాజు రామ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై దరఖాస్తుల స్వీకరణ

*తరిగొప్పుల, ఆగస్టు 28 ప్రభాతవార్త :*



రెండులక్షల పంట రుణం ఉన్న కుటుంబ సభ్యులు రేషన్‌కార్డు లేని రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం సేకరించారు. మండల స్పెషల్ ఆఫీసర్ జనగామ డివిజన్ ఏడీఏ బీనా రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా రేషన్‌కార్డు గ్రూపింగ్ చేసి వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఈవో కమల తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికి సాయం చేసిన కోడూరు శివకుమార్



*బచ్చన్నపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :*
మండలంలోని కొన్నె గ్రామంలో కర్రె వజ్రమ్మ-కొమురయ్య దంపతులు కుమార్తె అన్విక వివాహానికి కోడూరు శివకుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారికి పెళ్లి కానుకగా రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల ఆగయ్య, పసుల సిద్దిరాములు, ఎంటె శ్రీనివాస్, కొండి ఉప్పల్‌రెడ్డి, మల్గ కిష్టయ్య, గొంగిడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్‌ను ప్రారంభించిన జోనల్ మేనేజర్

*నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త*

పట్టణంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచిని జోనల్ మేనేజర్ శిభప్రసాద్‌బిస్వల్ బుదవారం ప్రారంభించారు. పట్టణంలోని వరంగల్ రోడ్డు వైఎస్ఆర్ విగ్రహం వద్ద బ్యాంకును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నర్సంపేట బ్రాంచితో సహా 71 బ్రాంచిలు ఉన్నాయని 1969లో మొట్టమొదట బ్యాంక్ ఆఫ్ ఇండియా నేషనల్ లైసెన్స్ జరిగిందని తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వం నుండి కలుగు సబ్సిడీ, ఇతర లబ్ధిల, అగ్రికల్చర్, మార్టేగేజి, హౌసింగ్ లోన్, పర్సనల్ లోన్, వ్యవసాయానికి



సంబంధించిన లోన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ అందుబాటులో ఉంటుందని తెలియజేస్తూ హైదరాబాద్‌లో ఉన్న జోనల్ ఆఫీసు వరంగల్‌లో జోనల్ ఆఫీసు ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, జోనల్ సెంటర్ మేనేజర్ పంకజ్, ఆల్ ఇండియా బ్యాంక్ ప్రెసిడెంట్ నాగేశ్వర్, పదవ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, నర్సంపేట బ్యాంచ్ మేనేజర్ బానోతు శ్రీనివాస్, క్రాంతికుమార్, బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులు, నూతన ఖాతాదారులు, పట్టణ ప్రజలు రాజు, అనంతుల రాము, శింగిరికొండ సురేష్, కొల్లూరి లక్ష్మినారాయణ, రామగోని సుధాకర్‌గౌడ్, మహేందర్, సతీష్, కిషోర్‌లు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ విద్యుత్ పోరాటం పాలకులకు ఒక గుణపాఠం

*నర్సంపేట, ఆగస్టు 28,ప్రభాతవార్త*



ప్రజలపై భారాలు వేయాలనుకునే ప్రభుత్వాలకు బషీర్ బాగ్ విద్యుత్ పోరాటం ఒక గుణపాఠం అని ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని ఏ పాలక ప్రభుత్వం మనుగడ సాధించదని ఇది చరిత్ర చెప్పిన సత్యం అని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అన్నారు. బుధవారం బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల విష్ణువర్ధన్ బాలస్వామి రామకృష్ణల 24వ వర్ధంతి సందర్భంగా ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుట స్థూపం వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి మౌనం పాటించి నినాదాలు చేస్తూ ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ ఆనాడు నరాంతక చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై ఎనలేని విద్యుత్ చార్జీలను పెంచితే మోయలేని భారాలను భరించలేక ప్రజలు తిరగబడి నెలల తరబడి పోరాడి ఛలో అసెంబ్లీ తరలిన లక్షలాది మంది ప్రజలపై విచక్షణారహితంగా భాష్పవాయువులు లాఠీలు తూటాలు ప్రయోగించి ప్రజాస్వామికంగా కాల్పులు జరిపి విష్ణువర్ధన్ బాలస్వామి రామకృష్ణలను బలిగొన్నారని ఆ తర్వాత జరిగి ఎన్నికల్లో అప్పటి ప్రభుత్వం ఘోరంగా ఓటమిపాలై తగిన శాస్త్రీ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు కుక్కల యాకయ్య, గడ్డం స్వరూప, సతీష్, అచల, నిర్మల. పుష్ప, నీలా, దేవమ్మ, జబీన్, రాజు, బండారి లావణ్య, లక్ష్మి, ప్రమీల, సుశీల, కొమురమ్మ, రజిత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

*దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త*

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలను బుదవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయుల, విద్యార్థుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. వంటగది, స్టోర్‌గది వాచ్‌రూమ్‌లను పరిశీలించారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించే విధంగా విద్యార్థులు శ్రమించాలన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సిబ్బందికి పలు అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చరు. ఫిర్యాదు పెట్టెను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు చదువుల్లో ముందుండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మెనూ పాటించి పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ మంజుల, ఉపాధ్యాయులు రమ, సుభాషిణి, అనూష, పుష్పలీల, స్రవంతి, లావణ్య, రాధిక, కవిత, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల-2024 కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సూచనల మేరకు బుధవారం నర్సంపేటలోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ వడ్డెపల్లి నరసింహ రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లడుతూ విశ్వగురువుగా భారత్‌గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం అని అన్నారు. అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధి కొత్త నిర్వచనం ఇచ్చే బిజెపికి మరింత బలాన్ని ఇచ్చేందుకు మరియు యువతకు రాజకీయాలలో ప్రధాన్యత కల్పించడం అది ఒక భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు-2024 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సభ్యత్వం నమోదు కోసం 8800002024 నంబర్‌కి కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకొవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియ విధానాన్ని తెలుసుకొని ప్రతి బూత్ స్థాయి కార్యకర్తకు ఈ నమోదు ప్రక్రియను తెలియజేసేందుకు బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అని అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెడుతున్న ప్రధాని మోదీ వికసిత్ భారత్‌తో భాగం అయ్యేందుకు ఇది చక్కటి అవకాశం అని గుర్తుంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు గౌడ్, వరంగల్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు వీరన్న, వరంగల్ జిల్లా బిజెపి కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, కౌన్సిలర్లు జుర్రు రాజు, బోడ గోల్యానాయక్, పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా కృషిచేయాలి

*నల్లబెల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త*



విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని జీఈసీవో ఫ్లొరేన్స్, ఎంఈవో చదువుల సత్యనారాయణ అన్నారు. బుదవారం కస్తూర్భాగాంధీ నల్లబెల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయినీల రిజిస్టర్, విద్యార్థినిల రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేయడంతో పాటు వంటగది, మరుగుదొడ్లను, స్టోర్ గదులను తనిఖీ చేసిన అనంతరం టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. విద్యార్థులు చదవడం, రాయడంలో మంచి ఉత్తీర్ణత వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, పాఠశాల ఉపాధ్యాయిని బృందం పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

# ప్రేమోన్మాది దాడిలో గాయపడిన గిరిజన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే

*నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని 16చింతల తండా గ్రామంలో వారం రోజుల క్రితం ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన గిరిజన కుటుంబాన్ని ఆదుకోకునేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకు వచ్చారు. ప్రేమోన్మాది నాగరాజు చేసిన దాడిలో తల్లిదండ్రులిద్దరూ శ్రీనివాస్, సుగుణ చనిపోవడంతో ఆ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు దీపిక, మదన్‌లు అనాథలయ్యారు. దాడి ఘటనలో ఇద్దరు పిల్లలు కూడా తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం కోలుకున్నారు. చనిపోయిన దంపతుల పిల్లలిద్దరిని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. దీనికా, మదన్‌ల చదువు బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. హత్యకు గురైనా పిల్లల తల్లి సుగుణ బిఆర్ఎస్ క్రియాశీల కార్యకర్త, పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.5లక్షలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులకు కృతజ్ఞతలు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులు, చెన్నారావుపేట మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా పోరాడాలి

*నల్లబెల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త*

విద్యుత్ అమరవీరుల త్యాగ స్ఫూర్తితో ప్రైవేటీకరణ మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా పోరాడాలని యంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. బుదవారం విద్యుత్ అమరవీరుల 24వ వర్ధంతి సభ యంసిపిఐ(యు) నల్బుఎల్లి కార్యాలయంలో దామ సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 సంవత్సరాల క్రితం నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంబ్రాబునాయకుడు ప్రపంచ బ్యాంక్ ఒప్పందం మేరకు విద్యుత్ సంస్కరణలు, తీసుకవచ్చి కార్పొరేట్ వర్గాలకు విద్యుత్ రాయితీలు ఇచ్చి పేద బలహీణ వర్గాల నడ్డీ విడిచే సంస్కరణలు తీసుకువచ్చారు. వాటికి వ్యతిరేకంగా ప్రజలు వామపక్షాల ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం చేశారని ప్రజా వ్యతిరకేతను తెలియజేయడానికి ఛలో అసెంబ్లీకి వెళ్లిన ప్రజలపై కాల్పులు జరిపి ముగ్గురిని పొట్టన పెట్టుకున్న బాబును ప్రజలు చిత్తుగా ఓడించారు అని విద్యుత్ మీటర్లు పెట్టి రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చిన నరేంద్రమోదీని ప్రజలు మెజారిటీ తగ్గించారని, రైతు వ్యతిరేక దరణి తెచ్చి, కేంద్రంలో రైతు వ్యతిరేక నిర్ణయాలు బలపరిచిన కేసిఆర్‌ను తెలంగాణ ప్రజలు చిత్తుగా ఓడించారని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ ఉద్యమ గుణపాఠాలు తీసుకొని ప్రజాఅనుకూలంగా పాలన చేయాలని, విద్యుత్ అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమానికి యంసిపిఐయు కార్యకర్తలు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి యండి రాజుసాహెబ్, నర్సంపేట మండల కార్యదర్శి జన్ను రమేష్, జిల్లా నాయకులు కేశెట్టి సదానందం, నల్లబెల్లి మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, డివిజన్ నాయకులు, బత్తిని కుమారస్వామి, గ్రామ పార్టీ బాధ్యులు నాగెల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యాదానం మహా గొప్పది

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



విద్యాదానం మహా గొప్పదని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అదనపు అదనపు కలెక్టర్ అధ్యక్షతన తన ఛాంబర్‌లో జిల్లా గ్రంధాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయిన అభ్యర్థులు వారి వద్ద నిరుపయోగంగా ఉన్న పుస్తకాలు గ్రంధాలయానికి వితరణకి చేయాలని సూచించారు. వితరణ చేయడం వల్ల పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే పదవి విరమణ చేసిన ఉద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వివిధ హోదాలలో ఉన్న వ్యక్తులు వారి వద్ద ఉన్నపోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు పేదలకు ఉపయోగానికి గ్రంధాలయాకు ఇవ్వాలని తెలిపారు. ఇచ్చిన పుస్తకాలు గంధ్రాలయ రిజిస్టర్‌లో నమోదులు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. గ్రూప్ 1, 2, 4 పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు ఇన్స్పిరేషన్ ఉండేందుకు అనుభవం, అవగాహన ఉన్న ప్రముఖులతఓ విద్యార్థులక మోటివేషన్ తరగతులు ఏర్పాటు చేయాలని తెలపారు. ఇలాంటి సెమినార్స్ నిర్వహణ వల్ల అభ్యర్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి కావాల్సిన మెలకువలు తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. గ్రంధాలయాల్లో ఉన్న అన్ని పుస్తకాల వివరాలు అందజేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నూతన రీడింగ్ రూములు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్బంగా 12 అంశాలను కమిటీ ఆమోదించినట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రంధాలయ కార్యదర్శి టి శ్రీలత, డిపిఓ నారాయణ రావు, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యాశాఖ సహాయ కార్యదర్శి భద్రయ్య, లైబ్రేరియన్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## బదిలీ ఉద్యోగికి ఘన సన్మానం

*భూపాలపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త*



సింగరేణి సీఎండీ కార్యాలయంలో పీఏగా బదిలీపై వెళుతున్న ఎంఆర్ శంకర్‌ను బుధవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హాభీబ్‌హుస్సేన్ ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పీఏగా పనిచేస్తున్న ఎంఆర్ శంకర్‌ను సింగరేణి యాజమాన్యం హైదరాబాద్‌లోని సీఎండీ కార్యాలయంకు బదిలీ చేశారు. ఈసందర్బంగా జీఎం కాన్ఫరెన్స్ హాల్‌లో జరగిన కార్యక్రమంలో జీఎం శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం భూపాలపల్లి ఏరియాలో చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకట్రామిరెడ్డి, అధికారులు జోతి, రామక్రిష్ణారెడ్డి, సురేఖ, సంపత్‌రెడ్డి, సాగర్, వినోద్, రజనికుమారి, క్లరికల్ స్టాఫ్ ఉద్యోగులు మహేష్, కరీం, రాయల్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

*కాళేశ్వరం, ఆగస్టు 28, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కాళేశ్వరం పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన అను బంధ దేవాలయమైన శ్రీరామాలయంలో బుధవారం రోజున శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్బంగా ముక్తీశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను పల్లకిలో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు కోలాట నృత్యాలు చేశారు. గ్రామంలోని మహిళలు ఉత్సవమూర్తులకు హారతులు సమర్పించారు. అనంతరం ప్రధాన రాజగోపురం ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఆలయ అధికారులు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విజేతగా నిలిచిన గ్రామానికి చెందిన కామీడీ శ్రీనివాస్ రెడ్డికి కార్యనిర్వహన అధికారి ఏ మారుతి నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ మాజీ ధర్మకర్త ఆడువ సమ్మయ్య, వేద పండితులు అర్చకులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమానికి వచ్చిన భక్తులకు రామాలయంలో మంత్రపుష్పం, హారతీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## జిల్లా ఓఎస్‌డి(అదనపు ఎస్పీ ఆపరేషన్)గా బోనాల కిషన్

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఓఎస్‌డి (అదనపు ఎస్పీ ఆపరేషన్)గా బోనాల కిషన్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బోనాల కిషన్ 1995లో ఎస్ఐగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. పరకాలలో ప్రాక్టికల్ ట్రైనింగ్ పూర్తి చేసి శాయంపేట పోలీసు స్టేషన్‌లో మొదటి పోస్టింగ్, తర్వాత భూపాలపల్లి, పరకాల, హసన్‌పర్తి వంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పనిచేసారు. 2006లో సీఐగా యాగ్జిలరీ పదోన్నతి పొంది, చిట్యాల, ములుగు, నర్సంపేట, స్టేషన్ ఘనపూర్, హన్మకొండలో విధులు నిర్వర్తిం చారు. 2019లో డిఎస్పిగా పదోన్నతి పొంది, కాటారం, వరంగల్ నిజామా బాద్‌లో పనిచేస్తూ ఆగస్టు 2024లో పదోన్నతి పొంది భూపా లపల్లి ఓఎస్‌డి (అదనపు ఎస్పి ఆపరేషన్)గా బదిలీపై జిల్లాకు వచ్చారు. ఓఎస్‌డిగా(అదనపు ఎస్పి ఆపరేషన్)గా బాధ్యతలు స్వీకిరించిన బోనాల కిషన్‌కు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఉపరితల గనులకు అనుమతులు ఇవ్వాలి

*భూపాలపల్లి, ఆగస్టు23, ప్రభాతవార్త*

సింగరేణిలో నూతన ఉపరితల గనులకు అనుమతులు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి ఏరియా బ్రాంచీ కమిటీ వైస్ ప్రసిడెంట్ గడిపె చక్రపాణి కోరారు. బుధవారం భూపాలపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ డిల్లీలో జరుగుతున్న ఈఎంఓఎఫ్ సమావేశంలో వీలైనంత త్వరగా సింగరేణికి సంబందించిన నూతన ఉపరితల గనులకు అనుమతులు ఇప్పించాలని ఇప్పటికే కేంద్ర కమిటీ నాయకులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని కోరటం జరిగిందన్నారు. నూతన గనులను చేపట్టడం ద్వారా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి శాతంను పెంచటంతో పాటు వినియోగదారులకు నాణ్యత కలిగిన బొగ్గును సరఫరా చేసే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ బత్తుల వెంకటేశ్వర్లు, బ్రాంచీ సెక్రటరీ మండల శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరం లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ దాసారపు సంజీవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొచ్చెర్ల రవికుమార్, పుల్యాల తిరుపతి, రోంటాల రవి, రేణుకుంట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీ జిల్లా కమిటీ ఎన్నిక

**-జిల్లా అధ్యక్షుడు బాలవేణి రాంబాబు**

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త*



తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగిందని భూపాలపల్లి జిల్లా అధ్యక్షునిగా బాలవెని రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఇందారపు రాములు, కోశాధికారి తోట నరేష్, గౌరవ అధ్యక్షులుగా అంగోతు సమ్మయ్య, భూపాలపల్లి డివిజన్ అధ్యక్షులుగా కంకణాల వినోద్ రెడ్డి కాటారం డివిజన్ అధ్యక్షుడు నీలం వేణు సోషల్ మీడియా ఇర్చార్జ్ ఆలేటి దేవేందర్ మహిళా విభాగం బాధ్యులుగా స్రవంతి గాయత్రి సునీత శ్రీలత గార్లు ఎన్నికకావడం జరిగిందని ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు జనరల్ సెక్రెటరీలు కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ట్రస్టు బోర్డులో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించండి

*మహాదేవపూర్(కాటారం), ఆగస్టు 28, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయబోయే కాళేశ్వరం దేవస్థానం ట్రస్టు బోర్డులో నాయిబ్రాహ్మణులకు స్థానం కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబుని నాయిబ్రాహ్మణ సేవా సంఘం యూత్ నాయకులు దాగం గణేష్ కుమార్ నాయి కోరారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు కాళేశ్వరం దేవస్థానం ట్రస్టు బోర్డులో నాయి బ్రాహ్మణులకు ధర్మకర్తలుగా అవకాశం ఇవ్వకుండా చిన్న చూపు చూసిందని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం కాళేశ్వరం దేవస్థానం ట్రస్టు బోర్డులో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించి పెద్దపీట వేయాలని మంత్రి శ్రీధర్ బాబుని దాగం గణేష్ కుమార్ నాయి కోరారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

*భూపాలపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త*

సెప్టెంబర్ 4న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సెప్టెంబర్ 4న ఉదయం 8 గంటలకు క్రీడాకారులు హాజరు కావాలని, వారితో జనన ధృవీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు. అండర్ 14, 16, 18 , 20 సంవత్సరాలు కలిగిన వారికి 60, 100, 200, 400, 600, 800, 1000, 1500, 5000 మీటర్ల పరుగుపందెంతో పాటు లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో వంటి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు 9885146117 సంప్రదించాలని కోరారు.

## బదిలీ వర్కర్ల రెగ్యులరేషన్ చేయాలి

*భూపాలపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త*

సింగరేణిలో బదిలీ వర్కర్‌లను రెగ్యులరేషన్ చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం గని మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ గత ఏడాది 190, 240 మస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్‌లందరిని రెగ్యులరేషన్ చేయాలని కోరారు. ఆలస్యం చేయటం వలన మస్టర్లు పూర్తి చేసిన కార్మికులు ఎంతో నష్టపోతారని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగినప్పటికి గుర్తింపు పత్రం పొందకుండా ఆయా సంఘాలు మాత్రం వినతి పత్రాలు మాత్రం ఇస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో అనేకమైన సమస్యలు కార్మికులు ఎదుర్కొంటుండగా గుర్తింపు, ప్రాతినిద్య హోదా పొందిన సంఘాలు పట్టించుకోవటం లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటాను వెంటనే చెల్లించాలని రాజయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, నరసయ్య, రాములు, భీమయ్య, కోమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్.ఎస్.ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-సమగ్ర శిక్షశాఖ జిల్లా అధ్యక్షుడు వీరన్న**

మహబూబాబాద్,ఆగస్టు28,(ప్రభాతవార్త)

సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష శాఖ జెఏసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న కోరారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పిసిసి అధ్యక్షుడి హోదాలో సిఎం రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన నెలలోనే ఎస్.ఎస్.ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పారని ఇప్పుడు అధికారంలోకి వచ్చి 9నెలలు అవుతున్నా ఇప్పటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత 15సంవత్సరాలుగా వెట్టివారికి చేస్తున్నామని తమకు న్యాయం చేయాలన్నారు. మాకు న్యాయం జరుగకపోతే రాబోయే రోజుల్లో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరి బానోత్ రవి, మహిళా అధ్యక్షురాలు మంజుల, రాష్ట్ర నాయకులు సహదేవ్, జానకిరామ్, మల్లేశం, ఖాదర్, సిఆర్‌పిలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఆపరేటర్లు, పిటిఐలు, మెసెంజర్లు, కెజిబివి నాన్‌టిచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.





మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,ఆగస్టు28,(ప్రభాతవార్త)



సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో గ్రామాల్లో, పట్టణాల్లో పర్యటించాలన్నారు. జిల్లాలో మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, టైఫాయిడ్ తదితర కేసుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాదులను అరికట్టవచ్చన్నారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది నీరు నిల్వ ఉండకుండా ప్రజలను అవగాహన పరుచాలన్నారు. ప్రతిశుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్.పి సిఈవో నర్మద, జిల్లా వైద్యాధికారి జి.మురళీధర్, డిప్యూటి డియంహెచ్‌వో ప్రమీలరావ్, జిల్లా పంచాయతి అధికారి హరిప్రసాద్, జిల్లా విద్యాధికారి రాజేశ్వర్, కెజిబివి స్పెషల్ అధికారి విజయకుమారి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి,వివోఏల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు28,(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐకెపి,వివోఏల సమస్యలను పరిష్కరించాలని ఐకెపి, వివోఏల ఉద్యోగుల సంఘం సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీలం కృష్ణవేణి, చింతా మౌనిక, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రైల్వే బ్రిడ్జి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. గత 20సంవత్సరాలుగా గ్రామాల్లో మహిళల అభ్యున్నతికై మహిళా స్వయంసేవక సంఘాలు ఏర్పాటు చేసి వారి ద్వారా చిన్నమొత్తాల పొదుపును చేసి వారికి రుణాలు ఇప్పిస్తున్న వివోఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. జీవో నెంబర్ 58ను సవరించి వివోఏలను రెన్యువల్ పద్ధతిని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ సంఘానికి పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని, కల్పించాలని, గ్రామసంఘానికి పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారిని సిసిలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. సమస్యలను పరిష్కరించని యెడల పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వెలిశాల సుధాకర్, జిల్లా కోశాధికారి ఆకుల వసంత, హన్మంతు, నెహ్రు, అనిత, శ్రీలత,శారద, రాధిక, సతీష్, మురళి, లలిత, లక్ష్మి, శ్రీను, వీరన్న, దివ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విహెచ్‌పిఎస్ 18వ వార్షికోత్సవం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు18,(ప్రభాతవార్త)

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆత్మ బంధువు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు బుధవారం మున్సిపాలిటి పరిధిలోని లూయీ బ్రెయిలీ కాలనీలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ వార్షికోత్సవాన్ని జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించినట్లు ఎం.ఎస్.పి జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జ్ గుగ్గిళ్ల పీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో వికలాంగులు అన్ని రంగాల్లో పోటీపడుతున్నారని భావిభారతానికి ఇది ఎంతో సుభసూచకం అన్నారు. విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు చెలగొల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మోళా జిల్లా అధ్యక్షురాలు రజియా, వినోద్‌రెడ్డి, రవి, నారాయణ, ఉపేందర్, చంద్రశేఖర్, వెంకన్న, సరోజ, కల్పన, పద్మ, లక్ష్మి, సుమిత్ర, రేణుక, చంద్రకళ, సౌమ్య, జ్యోతి, నీల పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు హాదస్సారాణికి డాక్టరేట్

గార్ల, ఆగస్టు28 (ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా, గార్లమండల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అధ్యాపకురాలు గుడివాడ హాదస్సారాణి ఆచార్య నాగార్జున యూనివర్సిటిలో వాణిజ్యశాస్త్రం విభాగంలో డాక్టరేట్ పొందినట్లు జి. హాదస్సారాణి బుధవారం ఒకప్రకటలో పేర్కొన్నారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో వాణిజ్యశాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ జి. ప్రసాద్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రాధిక సంస్థల సహకారంతో సూక్ష్మ చిన్న, మధ్యతరగతి పరిశ్రమల అభివృద్ధి అనే అంశానికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్లకు ఆమే కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అధ్యాపకురాలుకు డాక్టరేట్ బిరుదు లభించడం అభినందనీయమని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు ఈసందర్భంగా అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు, అధ్యాపకులు డాక్టర్ రామ్‌మోహన్‌రావు, టి. నాగూర్, డాక్టర్‌షేక్ అజిత్, డాక్టర్ డి.చార్లీ, బి.పున్నం చందర్, డాక్టర్ జి. సుందరయ్య, ఏ.రాజేష్, అధ్యాపకేతర బృందం ఎండి. అరుణ్, రషీద్, కె.హరికృష్ణ, హర్షంవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ఆలయ ద్వజస్థంభం పునఃప్రతిష్టకు రాజకీయాలకు అతీతంగా భాగస్వామ్యం కావాలి

గార్ల, ఆగస్టు28 (ప్రభాతవార్త):



గార్ల మండల మద్రిగూడెం గ్రామ సమీపంలోని భూదేవి, శ్రీదేవి సమేతంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో ద్వజస్థంభ పునఃప్రతిష్ట మహోత్సవంలో రాజకీయాలకు అతీతంగా భాగస్వాములై దైవమహోత్తర కార్యక్రమాన్ని జరిపించాలని ఆలయ పునఃనిర్మాణానికి 1కోటి5లక్షలు విరాళంగా అందించి అభివృద్ధికి సహకరిస్తున్న మండల పరిధిల రాంపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దాత పులి ప్రమీలరెడ్డి కోరారు. బుధవారం ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమే మాట్లాడుతు గత గాలిదుమారంనకు ఆలయానికి ఎటువంటి హాని కలగకుండా ద్వజస్థంభం పడిపోవడం జరిగిందని, ద్వజస్థంభం పునఃప్రతిష్టకు మీరు మహోత్సవ కార్యక్రమంలో స్వయాన పాల్గొని కార్యక్రమాన్ని నడిపించాలని స్థానికులు కోరడం జరిగిందన్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా స్వామివారి మీద ఉన్న భక్తితో అమెరికా నుండి దైవకార్యక్రమానికి వచ్చానని, కాని స్థానికులు కొందరు సహకరించక దైవకార్యక్రమానికి అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానవులం మనం నిమిత్తమాత్రులం దేవుడి కార్యక్రమానికి అడ్డుపడే శక్తిమనకు లేదు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ద్వజస్థంభ పునఃప్రతిష్ట మహోత్సవాన్ని కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,ఆగస్టు28,(ప్రభాతవార్త)

మండలకేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో 61మంది కళ్యాణలక్ష్మి, 30మందికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్దిదారులకు అందజేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, సోమేష్, మోహన్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, వెంకటపతి, సురష్, మంగిలాల్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

**-5.45లక్షల విలువ గల 21.800కిలోల గంజాయి స్వాదీనం**

మహబూబాబాద్,ఆగస్టు28,(ప్రభాతవార్త)

అంతరాష్ట్ర గంజాయిముఠాను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఎస్సై బి.విజయ్‌కుమార్ సిబ్బందితో బుధవారం పెట్రోలింగ్ చేస్తుండగా లయన్స్‌క్లబ్ సమీపంలో ఒక మగ వ్యక్తి, ఒక మహిళ అనుమానం రాకుండా చిన్నపిల్లలతో ఉండగా వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద ఉన్న బ్యాగుల్లో గంజాయి లభ్యమైందన్నారు. వారిని విచారించగా అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని ఓడిశాలోని రాము అనే వ్యక్తి నుండి గంజాయి తీసుకొని మహారాష్ట్రలోని రహీమ్ అనే వ్యక్తికి ఇవ్వడానికి కోణార్క్ ట్రైన్‌లో వెళ్తుండగా పోలీసుల తనిఖీని గమనించి ట్రైన్ దిగి రాత్రి ఇక్కడ బసచేసి తిరిగి కోణార్క్ ట్రైన్ కోసం వెళ్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన నిందితులు పప్పుకుమార్‌సింగ్, హీనహుస్సేన్‌అన్సార్ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.5.45లక్షల విలువ గల 21.800కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా మరో ఇద్దరు రాము, రహీమ్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై బి.విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బందిని, వారిని పర్యవేక్షించిన టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్‌లను మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లు అభినందించారు.

## భర్తకు రెండో పెళ్లి చేసిన భార్య

మహబూబాబాద్,ఆగస్టు28,(ప్రభాతవార్త)



తన భర్తను ఒ యువతి ఇష్టపడడంతో సదరు భార్య దగ్గరుండి తన భర్తకు రెండో వివాహం చేసిన సంఘటన బుధవారం మహబూబాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సురేష్-సరితలకు గత కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. కాగా తన భర్త సురేష్‌ను పట్టణానికి చెందిన పద్మా-వీరస్వామి దంపతులకు చెందిన చిన్నకుమార్తె సంధ్యను ఇచ్చి స్థానిక మార్కండేయ ఆయలంలో వివాహం జరిపించారు. వేద మంత్రోచ్చరణల నడుమ వారిద్దరికి వివాహం జరిపించిన సరిత వారి వివాహానికి పెద్దగా వ్యవహరించారు. ఈ అరుదైన వివాహాన్ని తిలకించడానికి పలువురు ఆసక్తి చూపారు.

# అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

తొర్రూరు,ఆగస్టు 28,(ప్రభాతవార్త



విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం,సిపిఐ పార్టీల జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్,బిక్షపతి,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగయ్యలు అన్నారు.బుధవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ,2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి రామకృష్ణ బాలస్వామి ల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని అన్నారు.ఉమ్మడి ఆ ంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి,ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ అనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు.ఆనాటి పోరాటం,విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్,పేదలకు ఉచిత కరెంట్ ప్రభుత్వాలు ఇస్తున్నాయని అన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా,దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన చేసిందని,ఈ పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం చర్చలు జరిపామని ప్రపంచ బ్యాంకు ఏం సలహాలు ఇచ్చిందో తెలంగాణ ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు.మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని కే ంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు.ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి పేద,మధ్యతరగతి ప్రజలపై బారాలు వేస్తే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన,పోరాటాలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్,మండల సహాయ కిరణ్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు,సిపిఎం మండల నాయకులు కొత్త వెంకటరెడ్డి,దొమ్మటి సోమయ్య,తిమ్మిడి రవి,గణపురం లక్ష్మణ్,యాకూబ్,ఉడుగుల వేణు, వెంకన్న ,మల్లయ్య, సాంబయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొలగిన ఇబ్బందులు

**వార్తకు స్పందన**

**ముళ్ళకంచెలను తొలగించిన అధికారులు**

నెల్లికుదురు, ఆగస్టు 28, (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బైపాస్‌రోడ్డుకు ఇరువైపుల తుమ్మ ముళ్ళకంచెలు పెరిగి,వాహనాలను ఇబ్బందికరంగా మారిన క్రమంలో ఈనెల 22న వార్త పత్రికలో 'అధికారుల నిర్లక్ష్యం,పొంచి ఉన్నప్రమాదం' అనే వార్త కథనానికి స్పందించిన అధికారి ఎంపిడిఓ బాలరాజ్ ఆదేశాల మేరకు ఎంపిఓ పద్మ సూచనలతో నెల్లికుదురు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో జేసిబి సహాయంతో బుధవారం రొడ్డుకిరువైపుల ముళ్ళకంచెను తొలగించడంతో ప్రయాణీకులతోపాటు గ్రామప్రజలు అధికారుల పనితీరును అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కారోబార్లు నల్లబెల్లి రవి,సూదగాని రమేష్‌లతోపాటు గ్రామప్రజలు వెన్నం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్పగుచ్ఛం అందచేత,శాలువాతో సన్మానం

నెల్లికుదురు,ఆగస్టు 28, (ప్రభాతవార్త



జిల్లాకు నూతన డిఈఓగా రాజేశ్వర్ బాధ్యతలు చేపట్టిన క్రమంలో బుధవారం మండల ఎంఈఓ గుగులోతు రాము జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛంను అందచేసి,శాలువాతో సన్మానించినట్లు ఒ ప్రకటనలో తెలిపారు.

## కాళేశ్వరం జలాలతో చెరువులు,కుంటలు నింపాలి

ఇనుగుర్తి,ఆగస్టు 28, (ప్రభాతవార్త

ఎంపి,ఎమ్మెల్యేలు చొరవ తీసుకుని కాళేశ్వరం జలాలతో చెరువులు,కుంటలు నింపాలని తొర్రూరు మాజీ ఏఎంసి వైస్ చైర్మెన్ విజయ్ అన్నారు.ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ...చెరువుల్లో నీరు లేక రైతులు చెరువుల కింద వరినాట్లు వేయలేదన్నారు.కొందరు వర్షాలు పడకపోతాయా అనే ఆలోచనతో వరినాట్లు వేసుకున్న రైతుల వరిపొలాలు ఎండిపోయ్యే ప్రమాధం ఉన్నందున స్థానిక ఎంపి,ఎమ్మెల్యేలు చొరవ తీసుకుని కాళేశ్వరం నీటిని కాలువల ద్వార తెచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు.

## శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించుకోవాలి

పెద్దవంగర,ఆగస్టు 28, (ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇస్రో సైంటిస్టు వంశీకృష్ణ,జెవివి జిల్లా అధికార ప్రధాన కార్యదర్శి దయానంద్ అన్నారు.బుధవారం తొర్రూరులోని వికాస్ ఉన్నతపాఠశాలలో అర్ యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....సైన్సు పరిజ్ఞానంతో సమాజంలో ఉన్న అసమానతలు,మూఢ నమ్మకాలను తొలగిస్తూ ప్రజల్లో శాస్త్రీయ పరంగా విజ్ఞానాన్ని అందించి చైతన్యం చేయడమే ముఖోద్దేశ్యం అన్నారు.అనంతరం మండల నూతన కమిటీని పరిశీలకులుగా విచ్చేసిన చిర్ర యాకాంతం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.జెవివి మండల అధ్యక్షులుగా కొక్కుల శ్రీధర్,ప్రధాన కార్యదర్శిగా కవిరాజ్ కుమార్‌తోపాటు పలువుర్ని ఎన్నుకున్నారు.

## కడిగిన ముత్యంలా ఎమ్మెల్సీ కవిత

పెద్దవంగర,ఆగస్టు 28, (ప్రభాతవార్త

ఎమ్మెల్సీ కవిత ఎదుగుదలను చూసి ఓర్వలేక ఎన్నో కుతంత్రలు చేసినప్పటికి దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీకోర్టు బెయిల్ ఇవ్వడంతో కడిగిన ముత్యంలా కవిత బైయటి వచ్చిందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదూరి ఐలయ్య అన్నారు.బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు కవిత విడుదల కాడటం పట్ల సంతోషాన్ని వ్యక్తం పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచ కాల్చి. మిఠాయిలు పంచారు. పాలకుర్తి దేవస్థానం చైర్మెన్ రామచంద్రయ్య శర్మ,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న,మాజీ సర్పంచ్‌లు సమ్మయ్య, రఘు,బాస్కర్,రాజేందర్,పటేల్‌నాయక్ పలువురు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## నిద్రాణవ్యవస్థలో నిఘా వ్యవస్థ

చిన్నగూడూరు,ఆగస్టు28,(ప్రభాతవార్త



మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో నిఘా నేత్రాలు పేరుకు మాత్రమే ఉన్నాయి. వాటికి మాత్రం చూపులేదు. ఒక నిఘానేత్రం వందమంది పోలీసులతో సమానం. శాంతిభద్రతల పరిరక్షణలో నిఘా నేత్రాలు ఎంతో కలకమని అలాంటి నిఘా వ్యవస్థను కాపాడాల్సిన అధికారులే నిఘావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని మండలకేంద్రానికి చెందిన ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మండలంలోని గుండంరాజుపల్లి, జయ్యారం, విస్సంపల్లి, మన్నెగూడెం, ఉగ్గంపల్లి తదితర గ్రామాల ప్రధాన కూడళ్లలో నిఘా నేత్రాలు ఉన్నా అవి నిరుపయోగంగా ఉన్నాయి. అనుమానిత వ్యక్తులు, అక్రమ రవాణా వ్యాపారాలు అరికట్టడంలో నిఘా నేత్రాలు నిరంతరం పోలీసులకు గస్తీలో భాగస్వామ్యులుగా ఉంటాయి. కాని నిఘానేత్రాలు నిరుపయోగంగా ఉండడంతో అక్రమ వ్యాపారాలు యదేచ్ఛగా నిర్వహిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మండలకేంద్రంలోని రామాలయంలో మోటారు చోరీకి గురవడంతో పాలకమండలి పిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మండలకేంద్రంలో స్థానిక సబ్‌స్టేషన్ ప్రాంతంలో నిఘానేత్రం ఉండడం వల్ల చాలామంది రైతులు రాత్రివేళల్లో తమ మోటార్లు భద్రంగా ఉంటాయని భావించేవారు కాని ఇప్పుడు రైతులు మోటారు కావలి కోసం రాత్రి వేళల్లో వ్యవసాయ బావుల వద్దకు రావాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా శాంతిభద్రతలను కాపాడే అధికారులు నిఘా నేత్రాలపై దృష్టిసారించి మండలకేంద్రంలో అక్రమ వ్యాపారాలకు చెక్‌పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జెవివి నమండల అధ్యక్షుడిగా రమేష్

తొర్రూరు,ఆగస్టు 28,(ప్రభాతవార్త



జనవిజ్ఞాన వేదిక తొర్రూరు మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు చిర్ర యాకాంతం గౌడ్,జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ తెలిపారు.బుధవారం పట్టణ కేంద్రంలోని వికాస్ ఉన్నత పాఠశాలలో రాయిపల్లి యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షులుగా రాయిపెల్లి యాకయ్య, కొండం వసుంధర్,ప్రధాన కార్యదర్శిగా కోటగిరి కుమార్,కోశాధికారిగా ఎద్దు వెంకన్న,ముఖ్య సలహాదారులుగా తండ ప్రభాకర్, చంద్రమౌళి,బ్రహ్మానంద రెడ్డి,పూర్ణచందర్ ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ళ రమేష్,కొండం జనార్ధన్,అనుమాండ్ల జ్యోతి, యాకాంబరం, సంయుక్త కార్యదర్శిగా చిరగాని రమేష్,గొడిశాల నగేష్,చీకటి అశోక్, రాము ,చెకుముకి,సమత,పర్యావరణ,ఆరోగ్య,లీగల్‌సెల్ సోషల్‌మీడియా, కన్వీనర్లుగా సమత,రేణుక,ప్రేమలత,అనుపమ,శ్రీధర్ రెడ్డి లు ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇబ్బందులు లేకుండా తేదీలను ప్రకటించాలి

నెల్లికుదురు,ఆగస్టు 28, (ప్రభాతవార్త

బ్యాంక్ వద్ద ఇబ్బందులు లేకుండా తేదీలను ప్రకటించాలని కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు,రైతు ఇట్టె దేవేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన క్రమంలో బ్యాంక్‌ల వద్ద అన్ని గ్రామాలకు చెందిన రైతులు ఒకేసారి రావడంతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నందున బ్యాంక్ అధికారులు బ్యాంక్ వారికి,రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుగాను గ్రామాలకు తేదీలను ప్రకటించి,ఆరోజునాడు అయా గ్రామాల రైతులు మాత్రమే బ్యాంక్ రుణమాఫీకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం రైతులందరికి మాఫీ ఇస్తున్నప్పటికి బ్యాంక్ వద్ద రద్దితో ప్రభుత్వం బదునాం అయ్యే పరిస్థితి నెలకొన్నందున తక్షణమే తేదీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# జిపి ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల గుర్తింపు

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*



త్వరలో పంచాయతి ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సంబంధిత పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. తొలి దశగా ఒకవైపు ఓటర్ల జాబితాల పరిశీలన, మెర్జింగ్ పనులు జరుగుతుండగా మరోవైపు పోలింగ్ కేంద్రాల గుర్తింపు దిశగా అధికారులు రంగంలోకి దిగారు. ఈమేరకు గూడూరు మండలంలో కూడా అధికారులు బుధవారం గ్రామాలలో పర్యటించి పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలు సేకరించారు. మండలంలో గతంలో 39 గ్రామపంచాయతీలు ఉండగా మరో రెండు గ్రామ పంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. గాజులగట్టు పరిధిలో హరిశ్చంద్రుతండా, రాంసింగ్‌తండా పరిధిలో గన్యాశకృతండాలను నూతన పంచాయతీలుగా గుర్తించారు. మండలంలో ప్రస్తుతం 41 గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహణ గురించి వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు బుధవారం ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు వేరువేరుగా గ్రామాలలో పర్యటించారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణకు సంబంధించి గుర్తించిన ప్రాంతాలను పరిశీలించారు. పలు గ్రామాల్లో అక్కడి పాఠశాలల్లోని గదులనే పోలింగ్ కేంద్రాలకు ఉపయోగించేందుకు వాటిని పరిశీలించిన అధికారులు ఆ దిశగా వాటిని సిద్ధం చేసేందుకు కార్యాచరణ చేపడుతున్నారు. ఒక్కో పంచాయతీలో అక్కడి ఓటర్ల సంఖ్యను బట్టి వార్డుల విభజన చేయనున్న క్రమంలో ఒక్కో గ్రామపంచాయతికి 8 నుండి 16 వార్డుల వరకు ఏర్పాటు కానున్నట్లు తెలుస్తున్నది.




## ఎస్ఐని సన్మానించిన వ్యాపారులు

*కేసముద్రం, ఆగస్టు 28, ప్రభాతవార్త*



సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజును బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఓలం రమేష్, ఫీల్డ్‌స్టాఫ్ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, భూక్య రమేష్, బోడ యాకన్న, బైరబోయిన అశోక్, శ్రీకాంత్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

## ఎఫ్ఎ కుటుంబానికి సాయం

*కేసముద్రం, ఆగస్టు 28, ప్రభాతవార్త*



మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ కల్పుదురి రవి ఇటీవల మృతి చెందగా జిల్లా ఉపాధిహామీ ఉద్యోగులు ఆయన కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి తరపున రూ.33600లు కుటుంబ సభ్యులకు ఆర్థికసాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎపిఓ ప్రదీప్‌కుమార్, ఎఫ్ఎల యూనియన్ రాష్ట్ర జెఎసి నాయకుడు మంచాల కుమార్, ఎఫ్ఎలు నానబాల రమేష్, దొండ శ్రీనివాస్, బానోతు రమేష్ పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో మేకలు మృతి

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం శివారు ఆదివారంపేటలో కుక్కల దాడిలో రెండు మేకలు గాయపడి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన జాటోలు సేవ్యా తనకున్న మేకలను గ్రామ శివారులో మేపుతున్న క్రమంలో ఒక్కసారిగా వాటిపై ఊరకుక్కలు దాడి చేసాయని, ఆ దాడిలో తీవ్రంగా గాయపడిన రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయని తండావాసులు తెలిపారు. గతంలో కూడా మేకలపై కుక్కలు దాడిచేసి చంపిన సంఘటనలు ఉన్నాయని, ఓ వృద్ధురాలని కూడా కుక్కలు కరవడంతో ఆమె కొద్ది రోజుల పాటు బాధపడి మృతి చెందిందని తండావాసులు తెలిపారు. కుక్కలతో పాటు కోతుల దాడులకు కూడా తండావాసులు గురై గాయాలపాలవుతున్నారని, అధికారులు ఈ సమస్యపై ధృష్టి సారించి తండావాసులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## వికలాంగుల సంక్షేమానికి విహెచ్‌పిఎస్ కృషి

*కేసముద్రం, ఆగస్టు 28, ప్రభాతవార్త*



వికలాంగుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి నిరంతర కృషి చేస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర కోకన్వీనర్ పోలేపాక శంకర్ అన్నారు. విహెచ్‌పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం కేసముద్రంలో నిర్వహించారు. వికలాంగులకు సంబంధించి అనేక సమస్యలకు పరిష్కారాన్ని సాధించుకున్న ఘనత విహెచ్‌పిఎస్‌కే దక్కిందన్నారు. ఈ సందర్భంగా విహెచ్‌పిఎస్ జెండా ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సంఘం మండల ఇంచార్జి రాంపల్లి వెంకన్న, టౌన్ అధ్యక్షుడు సామల వీరభద్రం, మండల నాయకులు మీరాసాబ్, మైబు, రూప్‌సింగ్, స్వరూప, ప్రతిభ, మార్కండేయ పాల్గొన్నారు.

## గూడూరులో విహెచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*



గూడూరులో బుధవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల ప్రాథమిక పాఠశాల సమీపంలో విహెచ్‌పిఎస్ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా విహెచ్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో వికలాంగులకు ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్య, విహెచ్‌పిఎస్ జిల్లా, మండల నాయకులు రుద్ర తిరుపతి, బుడిగె శ్రీరాములు, గుర్రం ప్రభాకర్, కరీంపాషా, వెంకన్న, లక్ష్మణ్, ఉమేష్, జావీద్‌పాషా, పద్మ, కాంతి, నీల పాల్గొన్నారు.

## ఎంసి వైస్‌చైర్మన్‌కు పరామర్శ

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన నెక్కొండ వ్యవసాయమార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి సోదరుడు సందీప్‌రెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు బుధవారం పరామర్శించారు. సంఘటన వివరాలు తెలుసుకొని సంతాపం వ్యక్తం చేసారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కార్యదర్శి మీనాకుమార్, డైరెక్టర్లు సమ్మెట శ్రీనివాస్, రమేష్, సోమన్న, సుమలత, దామోదర్, ఖలీల్‌పాషా ఉన్నారు.

## పిఆర్‌టియు సభ్యత్వనమోదు కార్యక్రమం

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*



మండలంలో పిఆర్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈమేరకు సంఘ నాయకులు మండలంలోని పలు పాఠశాలల్లో పర్యటించి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టీయు సాధించిన విజయాల గురించి వివరించారు. ఉపాధ్యాయుల ప్రస్తుత సమస్యల పరిష్కారం దిశగా కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకునే విధంగా సంఘం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సంఘం మండలశాఖ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## వైష్ణవాలయంలో ఘనంగా ఉట్ల పండుగ

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*



వైష్ణవ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి స్థానిక శ్రీ లక్ష్మీన ారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో ఉట్ల పండుగ ఘనంగా జరిగింది. లక్ష్మీనారాయణస్వామి సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శివాలయ వీధికి చెందిన యాదవ కుటు ంబాల వారు పోటాపోటీగా పాల ్గొన్నారు. వైష్ణవ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ఈనెల 27న స్వామి వారి ఆలయంలో పూజారి వేణుగోపాలాచార్యుల ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు, వివిష్టహా రతులు, అర్చనలు నిర్వహించగా దీనికి అనుబంధంగా బుధవారం ఉట్టి కొట్టు వేడుక నిర్వహించారు. ఉట్టి కొట్టే క్రీడలో పాల్గొన్న యువకులపై నీళ్లు చల్లుతూ కేరింతల మధ్య ఈవేడుక నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతినిధ ులు పుల్లూరు భాస్కర్, చిక్కుల నరేష్, పానుగంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం ధరఖాస్తుల సేకరణ

*గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త*

ప్రభుత్వం ఇటీవల అమలు చేస్తున్న పంట రుణమాఫీ అమలు కాని రైతులు తమ వివరాలను ప్రభుత్వానికి అందజేసేందుకు అవసరమైన ఏర్పాట్లను స్థానిక వ్యవసాయాధికారుల చేపట్టారు. ఈమేరకు స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ తెలిపారు. వివిధ కారణాల నేపథ్యంలో పంట రుణ మాఫీ కాని రైతులు తమ ధరఖాస్తు ఫారాలు నింపి ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను సంబంధిత కౌంటర్లలో అందజేయాలని కోరారు. అదేవిధంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ కొరకు ప్రత్యేక యాప్ ఏర్పాటు చేసారని, దాని ద్వారా రైతులు తమ కుటుంబ వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు. రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి కోరారు.

# రుద్రేశ్వరస్వామి, భద్రకాళి అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హనుమకొండ, ఆగష్టు 28, ప్రభాతవార్త :**
ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని వేయి స్తంభాల గుడి, వరంగల్‌లోని భద్రకాళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం దర్శించుకున్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాల పర్యటన నేపథ్యంలో ముందుగా హనుమకొండలోని వేయి స్తంభాల గుడిలో శ్రీ రుద్రేశ్వర స్వామిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులతో కలిసి దర్శించుకునేందుకు రాగా జిల్లా అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వేదమంత్రోచ్ఛారణలతో ఆలయంలోనికి తీసుకెళ్లారు. ఆలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామివారిని రాష్ట్ర గవర్నర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పూజారులు గవర్నర్‌కు ప్రత్యేక వస్త్రాలతో సత్కరించారు. దర్శనం అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ చారిత్రక దేవాలయాలైన రామప్ప, వేయి స్తంభాల దేవాలయాలు ఎంతో సుందరంగా ఉన్నాయని, వేయి సంవత్సరాల పైగా చరిత్ర కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగిన ఇలాంటి ఆలయాలను కాపాడాలన్నారు. ఆలయాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వేయి స్తంభాల దేవాలయం నుండి నేరుగా భద్రకాళి అమ్మవారి ఆలయానికి చేరుకోగా ఆలయ పూజారులు, అధికారులు గవర్నర్‌కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి పూజాభిషేకాలను నిర్వహించారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ప్రత్యేక వస్త్రాలను ఆలయ పూజారులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### రోగులతో మాట్లాడి సౌకర్యాలు తెలుసుకున్న కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త**
మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెంషట్లకు అందిస్తున్న వైద్య సౌకర్యాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ తదిరత వ్యాదుల వల్ల పెషంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్యసేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. తెలంగాణ దయాగ్నస్టిక్‌ను పరిశీలించి ప్రతిరోజు ఎన్ని టెస్టులు టి.హబ్‌కు వస్తున్నాయని, ఎక్కువగా ఎక్కడి నుండి శాంపిల్స్ వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఎంఒ డాక్టర్ జగదీశ్వర్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### గణేష్ మండపాల నిర్వహకులకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**మహబూబాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతారణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పి మాట్లాడుతూ పోలీస్‌శాఖ ద్వారా గణేష్ మండప కమిటీ వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. మండప నిర్వహకులు పోలీస్‌పోర్టల్. టిఎస్‌పోలీస్.గౌ.ఇన్‌లో పూర్తి వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దానిని పరిశీలించి ఆన్‌లైన్‌లోనే అనుమతులు జారిచేస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ వారు తమ ఫోన్‌నెంబర్లతో కూడిన ఫ్లెక్సీని మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. 24గంటలు ఒక వాలంటీర్ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ వారు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి తనికీలు చేస్తారన్నారు. మండపాల్లో అనుమానాస్పదంగా బ్యాగులు, వ్యక్తులు కనిపించినట్లైతే వెంటనే డయల్100కి సమాచారం ఇవ్వాలన్నారు. సంతోషమైన వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు.



# చారిత్రక వరంగల్ నగరం మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలి

### రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ... హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమావేశం

**హనుమకొండ, ఆగష్టు 28, ప్రభాతవార్త :**
వరంగల్ చారిత్రక వారసత్వ నగరం అని, కాకతీయులు పాలించిన సామ్రాజ్యంగా ఈ నగరానికి ఘనమైన చరిత్ర ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ గీతాలాపన అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాల అధికారులతో సమావేశం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద జిల్లాకు సంబంధించి విద్య, వైద్య, ఆరోగ్య, ఎంజీఎం ఆసుపత్రి, మహిళ, శిశుసంక్షేమ శాఖ ఐసిడిఎస్, వ్యవసాయ, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, ఇతర శాఖలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లాలో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు, పార్కులు, స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకు, విపత్తల నిర్వహణ సమయంలో, ఇతరత్రా అంశాల కోసం వినియోగిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతిపాదిక కూరగాయల మార్కెట్, విపత్తుల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, బయో మైనింగ్ ప్లాంట్, కాళోజీ కళాక్షేత్రం, తదితర అంశాలతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, తదితర శాఖల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ వివరించారు. వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి, శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ చారిత్రక నగరమైన వరంగల్‌లో అనేక చారిత్రక దేవాలయాలు ఉన్న ప్రాంతమని పేర్కొన్నారు. చారిత్రక వారసత్వ నగరమైన వరంగల్ మరింత సుస్థిరాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగంలోనూ జిల్లా ముందుండాలన్నారు. రైతుల ప్రయోజన నిమిత్తం పీఎంకు కుసుమ్ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా సౌర విద్యుత్తును వినియోగించుకునేలా అధికారులు రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాధిస్తుండడం పట్ల తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగుందన్నారు. మహిళా స్వయం సహాయ సంఘాల అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉండడం చాలా సంతోషకరమన్నారు. వరంగల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు అభివృద్ధిలో ముందంజలో ఉండడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. నగరంలోని ఆస్పత్రులు ఎంతో పరిశుభ్రంగా ఉన్నాయనే విషయం తెలిసి చాలా సంతోషం కలిగిందన్నారు. చారిత్రక వరంగల్ నగరంలో పర్యటించడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. చీసౌర విద్యుత్ విషయం ప్రస్తావన సమయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివవాస్ రెడ్డి స్పందిస్తూ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైతులకు ఉచిత విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలుపగా గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. సమావేశం అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు. జాతీయ గీతాలాపన అనంతరం సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, బుర్ర వెంకటేశం, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, తీన్మార్ మల్లయ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ వరంగల్ జిల్లాల వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జయశంకర్ భూపాలపల్లి : పలిమెల, మహదేవ్‌పుర్, గోరికొత్తపల్లి
జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్, జాఫర్‌ఘడ్, కొడకండ్ల
ములుగు : ములుగు టౌన్, ములుగు రూరల్, వెంకటాపుర్
మహబూబాబాద్ : డోర్నకల్, మహబూబాబాద్ టౌన్, మహబూబాబాద్ క్రైం, పెద్ద వంగర, తొర్రూరు రూరల్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364